నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ పుతిన్‌తో టెలిఫోన్‌లో మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ పుతిన్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.సమర్ కంద్ లో ఎస్ సిఒ శిఖర సమ్మేళనం జరిగినప్పుడు వీరు ఇరువురి మధ్య చోటు చేసుకొన్న భేటీ కి అనుశీలనం గా ఇరువురు నేత లు ద్వైపాక్షిక సంబంధాల తాలూకు అనేక పార్శ్వాల ను సమీక్షించారు; ఆ పార్శ్వాల లో శక్తి రంగ సంబంధి సహకారం, వ్యాపారం మరియు పెట్టుబడులు, రక్షణ , ఇంకా భద్రత పరమైన సహకారం సహా, ఇతర కీలక రంగాలు ఉన్నాయి.యూక్రేన్ లో ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణ కు సంబంధించి చర్చ మరియు దౌత్యం.. ఇవి మాత్రమే ఇక మిగిలివున్న ఏకైక మార్గం అని ప్రధాన మంత్రి తాను ఇప్పటికే ఇచ్చిన పిలుపు ను పునరుద్ఘాటించారు.జి20 కి ప్రస్తుతం భారతదేశం అధ్యక్ష బాధ్యతల ను నిర్వహిస్తుండడాన్ని గురించి, భారతదేశం యొక్క కీలక ప్రాధాన్యాల ను గురించి అధ్యక్షుడు శ్రీ పుతిన్ కు ప్రధాన మంత్రి వివరించారు. శంఘాయి కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కు భారతదేశం అధ్యక్షత ను వహిస్తున్న కాలం లో తమ ఉభయ దేశాలు కలిసికట్టుగా పని చేయాలి అని కూడా తాను ఆశపడుతున్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ శనివారం 17-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 101 పేజీలు:6 వెల: రూ.1/-

జవహర్‌నగర్‌లో కన్పించకుండా పోయిన బాలిక మృతి

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్‌లో కన్పించకుండా పోయిన బాలిక మృతిచెందింది. దమ్మాయిగూడ చెరువులో బాలిక మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌కి చెందిన ఇందు.. దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నది. రోజూలానే గురువారం ఉదయం స్కూల్‌కు వెళ్లిన విద్యార్థిని సాయంత్రం పొద్దుపోయినా ఇంటికి తిరిగిచేరుకోలేదు. దీంతో చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా బాలిక ఆచూకీ కోసం గాలింపు చేపట్టిన పోలీసులకు.. దమ్మాయిగూడ చెరువులో ఆమె మృతదేహం లభించింది. దీంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. బాలిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కాగా, చిన్నారి మృతిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చెరువు వద్దకు ఎలా వెళ్లింది, ఎవరైనా తీసుకెళ్లారా అనే అంశంపై ఆరాతీస్తున్నారు.

రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి : సోమేశ్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 16: దక్షిణాది పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదురోజుల పాటు పర్యటించనున్న దృష్ట్యా అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు రాష్ట్రంలోని రామప్ప, భద్రాచలంతో పాటు హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ బీఆర్‌కేఆర్ భవన్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారు లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి విడిది కోసం ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై చర్చించారు. రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి మార్గంలో రోడ్డు మరమ్మతులు, బారికేడింగ్ పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్, కంటోన్మెంట్ బోర్డు సీఈవోలను ఆదేశించారు. పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. రాష్ట్రపతి నిలయంలో ప్రొటోకాల్ అనుసరించి 24 గంటల పాటు విద్యుత్తు శాఖ, వైద్య బృందాలను నియమించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.

రంగారెడ్డి జిల్లా కన్హాశాంతి వనంలో శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపకులు రామచంద్ర మహారాజ్ 150వ జయంతి ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభిస్తారని సోమేశ్ కుమార్ తెలిపారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి నుంచి లక్ష మందికి పైగా యాత్రికులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖల అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తెలుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి అన్నారు.

వేములవాడ మండలం ఎదురుగట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గోస్కుల ప్రశాంత్,. నరెడ్ల శ్రీనివాస్(ఆర్మీ)జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి "ఎదురుగట్ల క్రికెట్ ప్రీమియర్ లీగ్" సీజన్-1 లో భాగంగా శుక్రవారం రెండవ రోజు క్రీడాకారుల పరిచయం అనంతరం, మ్యాచ్ ను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ఉ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాల వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం మహేష్,గోస్కుల వేణు,వంగ పర్శరాం, వంశీ,గంగా రెడ్డి, పొన్నం స్వామి, బండారు శ్రీనివాస్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

- నూతన వధూవరులకు ఆశీర్వాదం
- పలు బాధిత కుటుంబాలకు పరామర్శ

ఖమ్మం, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంజిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లోని పలు మండలాలను సందర్శించారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం, ఖానాపురం, రమణగుట్ట, ఎస్.ఆర్. గార్డెన్స్, జి.ఎం.ఆర్ గార్డెన్స్, మామిళ్లగూడెంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైయ్యారు. బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బోనకల్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు, రాజులదేవరపాడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో, మధిర మండలంలోని మర్లపాడు, ఇల్లూరు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను దీవించి, పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు.

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెంకటరెడ్డి?

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగి ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన పేరి వెంకటరెడ్డిని బిజెపి పార్టీ తరపున హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్ నగర్ టీచర్స్ ఎమ్మెల్సీగా నిలబెట్టాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆయా పాఠశాల చెందిన ఉపాధ్యాయులు కోరుతున్నారు. పేరి వెంకట్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులుగా తొమ్మిది సంవత్సరాలు పాటు ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటం చేసి తనకంటూ గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన బిజెపి రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్ సెల్ రాష్ట్ర కో చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. అలాగే మహబూబ్ నగర్ పాత జిల్లాలో 15 సంవత్సరాల పాటు జిల్లా పిఆర్టి అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఉపాధ్యాయులతో అతి సన్నిత సంబంధాలు కలిగిన వ్యక్తిగా మంచి సేవలు అందించి ఉపాధ్యాయుల సమస్యల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా ఆయన ఎంతో గుర్తింపు పొందారు.ఆయన నాయకత్వంలో గత పిఆర్సి లో 43% ఫిట్మెంట్ ఇప్పించిన ఘనత వెంకట్ రెడ్డికే తక్కిందని చెప్పవచ్చు. తన నాయకత్వంలో గతంలో ఉపాధ్యాయులకు 20 15లో ఇప్పించిన ప్రమోషన్స్ తప్ప ఇంతవరకు ఎవరికీ ప్రమోషన్స్ ఇవ్వలేదు.ఈ మేరకు నేడు బిజెపి రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్ సెల్ పక్షాన పార్టీ రాష్ట్ర కార్యాలం లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కలిసి వెంకట్ రెడ్డిని హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి స్పందించారు స్పందించినట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో దీనిపై నిర్ణయం ప్రకటిస్తారని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. బండి సంజయ్ ను కలిసిన వారిలో బీజేపీ రిటైర్డ్ ఏమ్ప్లాయ్స్ సెల్ రాష్ట్ర కో.చైర్మన్స్ రెడ్డి పులి నరోత్తం రెడ్డి, తిరువరంగం ప్రభాకర్ తదితరులు ఉన్నారు. ఇప్పటికే వెంకట్ రెడ్డి నియోజకవర్గంలోని 150 పాఠశాలపైగా తిరిగి సుమారు 50000 పైగా ఉపాధ్యాయులను మెంబర్షిప్ చేయించారు. అంతేకాకుండా ఇప్పటికే ఆయన ఉచిత ప్రచారాన్ని కొనసాగిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు.

నడ్డా.. ఇది పోరాటాల గడ్డ.. హెచ్చరించిన హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 16: తెలంగాణ ప్రభుత్వంపై నోరు పారేసుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. నడ్డా.. ఇది పోరాటాల గడ్డ అని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తిట్ల పురాణంతోనో, బట్ట కాల్చి మీదేయడం ద్వారానో, బురద జల్లడం ద్వారానో, కేసులు పెట్టడంతోనో, దాడులు చేయడం ద్వారానో తెలంగాణ ప్రజల మనసు గెలవలేరు. మీరు గెలవాలంటే.. గుజరాత్‌కు ఇచ్చినట్లు ప్యాకేజీలు ఇవ్వండి. ఎన్నికల ముందు గుజరాత్‌కు లక్షల కోట్ల ప్యాకేజీలు ఇచ్చినటువంటి ప్యాకేజీ ఇవ్వండి. అసలు హక్కుగా రావాల్సిన పైసలు ఇవ్వండి.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకురూ. 24 వేల కోట్లు ఇవ్వమని నీతి ఆయోగ్ చెప్పింది. అవి ఇచ్చి తెలంగాణ ప్రజల మనసు గెలవండి. 15వ ఆర్థిక సంఘం తెలంగాణకు రూ. 5, 374 కోట్ల ఇవ్వాలని సిఫారసు చేసింది. అవి ఎప్పుడు ఇస్తారో చెప్పండి నడ్డా. ఈ దేశ చరిత్రలో ఆర్థిక సంఘం చెప్పింది చెప్పినట్లు అమలైంది. మరి ఒక్క తెలంగాణలో ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలి. ఆర్థిక సంఘం నివేదికను గత ప్రభుత్వాలు తూచా తప్పకుండా అమలు చేశాయి. మరి తెలంగాణలో ఎందుకు అమలు కావడం లేదు. బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. తెలంగాణ పట్ల కుట్రపూరిత, పక్షపాత వైఖరి కాదా? తెలంగాణ ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర కాదా? డబ్బులు ఇవ్వకుండా, పనులు జరగుతలేవు అని చెప్పడం కుట్ర కాదా? అని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

రూ. 15 వేల కోట్ల ఎఫ్ఆర్‌బీఎంలు ఆపి, బోరుబావుల కాడ మీటర్లు పెట్టలేదని రూ. 12 వేల కోట్లు, ఆర్థిక సంఘం చెప్పిన రూ. 5,374 కోట్లు ఆపి, నీతి ఆయోగ్ చెప్పిన రూ. 24 వేల కోట్లు ఇవ్వకుండా, రాష్ట్రానికి డబ్బులు ఇవ్వకుండా ఆపి, ఇంకోవైపు రాష్ట్రంలోకి వచ్చి అది అమలైతలేదు.. ఇది అమలైతలేదు అని చెప్పి జీతాలు లేటు వస్తున్నాయని మాట్లాడటం మీ కుట్ర కాదా? దీనికి సమాధానం ఏంటి? బీజేపీ నాయకులు సభ పెట్టుకుంటే అభ్యంతరం లేదు. ఈ రాష్ట్రానికి మీరు చేసిన మేలు ఏంటో చెప్పాలని హరీశ్‌రావు నడ్డాను డిమాండ్ చేశారు.అప్పుల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చింది బీజేపీనే. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఈ దేశంలో రూ. 56 వేల కోట్లు అప్పు ఉండే. ఇవాళ రూ. 1,35, 87, 893 కోట్లకు అప్పు చేరింది. 8 ఏండ్ల పాలనలో ఒక కోటి కోట్ల అప్పు చేసింద్రు. ఏడాదికి దాదాపు రూ. 12 లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. నెలకు లక్ష కోట్ల అప్పు చేస్తున్నది బీజేపీ ప్రభుత్వం. మీరు అప్పుల గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది అని హరీశ్‌రావు అన్నారు.

తెలంగాణ అద్భుతంగా పని చేస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 4 లక్షల 51 వేల కోట్లు. ఈ ఎనిమిదేండ్లలో రూ. పదంకొండున్నర లక్షల కోట్లకు జీఎస్‌డీపీ చేరింది. ఇది మన పనితీరుకు గీటురాయి. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం ఒక లక్ష 12 వేల 162 రూపాయాలు. గత సంవత్సరం తలసరి ఆదాయం 2 లక్షల 75 వేల 443 రూపాయాలు. తలసరి ఆదాయం రెట్టింపు అయింది. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు.. ఈ దేశ తలసరి ఆదాయం 79,118 రూపాయాలు ఉంటే మొన్న ఒక లక్ష 50 వేల 7 రూపాయాలు. అంటే దేశం కంటే మన పౌరుల తలసరి ఆదాయం ఒక లక్ష 25 వేల 436 రూపాయాలు అధికంగా ఉన్నది. ఇది మేం చెప్పే లెక్కలు కాదు.. కేంద్రం చెప్పిన లెక్కలు ఇవి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తలసరి ఆదాయం ఎందుకు పెరగలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన కేసీఆర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. మొదటి, రెండు అంతస్తుల్లో తిరిగి పలు సూచనలు చేశారు. అలాగే కేసీఆర్ ను పలు రాష్ట్రాలకు చెందిన నేతలు కలిశారు. పలు రాష్ట్రాల రైతు సంఘాల ప్రతినిధులు సీఎం కేసీఆర్ ను కలిశారు. అలాగే బీఆర్ఎస్ యూత్ వింగ్ నేతలు కూడా సీఎం ను కలిశారు. తెలంగాణ రైతు అనుకూల విధానాలపై చాలా మంది ఆకర్షితులవుతున్నారు.

రన్‌వేపై కూలిన అమెరికా యుద్ధ విమానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:అమెరికాకు చెందిన ఒక యుద్ధ విమానంపై రన్‌వేపై కూలింది. ఆ విమానం కంట్రోల్ తప్పడంతో పైలట్ దాని నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో ఉన్న నేవల్ ఎయిర్ స్టేషన్ జాయింట్ రిజర్వ్ బేస్‌లో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం 10.15 గంటలకు లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన ఎఫ్-35బి లైట్నింగ్ ఫైటర్ జెట్, నేవీ ఎయిర్ బేస్‌లోని రన్‌పై వర్టికల్‌గా ల్యాండ్ అయ్యింది. ఈ సందర్భంగా ఆ యుద్ధ విమానం ముందు భాగం రన్‌వేను ఢీకొన్నది. దీంతో పైలట్ నియంత్రణ కోల్పోయాడు. ఈ నేపథ్యంలో ఆ ఫైటర్ జెట్ రన్‌వే పై గిరాగిరా తిరిగి అక్కడి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఇంతలో పైలట్ ఆ విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు.

మరోవైపు ఫైర్, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైటర్ జెట్ నుంచి బయట పడిన పైలట్‌ను అక్కడి నుంచి తరలించారు. పరీక్షిస్తున్న యుద్ధ విమానం రన్‌వేపై కూలిందని, ఆ యుద్ధ విమానం నుంచి పైలట్ బయటకు వచ్చి ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడినట్లు అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఎక్స్ ట్రూడర్ ప్లాంట్.. ఆసియాలోనే అతి పెద్దది : మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, డిసెంబర్ 16: హైదరాబాద్ నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ సంస్థలో రూ. 42 కోట్ల 80 లక్షలతో ఎక్స్ ట్రూడర్ ప్లాంట్‌ను మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి కలిసి ప్రారంభించారు. అధునాతన టెక్నాలజీతో తయారు చేసిన ఈ ప్లాంట్ ఆసియాలోనే అతిపెద్దది.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. చిన్నారులకు అందించే పౌష్టికాహారం కోసం రూ. 42 కోట్ల 80 లక్షలతో నూతన టెక్నాలజీతో ఎక్స్ ట్రూడర్ ప్లాంట్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. తెలంగాణ ఫుడ్స్‌లో ఏర్పాటు చేసిన నూతన ఎక్స్ ట్రూడర్ ప్లాంట్ ద్వారా గంటకు నాలుగు మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో స్నాక్ ఫుడ్ సరఫరా జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నెలకు 300 మెట్రిక్ టన్నుల స్నాక్ ఫుడ్ అవసరం ఉండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోని 100 మెట్రిక్ టన్నుల స్నాక్ ఫుడ్ ను నూతన ఎక్స్ ట్రూడర్ ద్వారా తయారు చేయవచ్చని పేర్కొన్నారు. అధునాతన టెక్నాలజీతో తయారు చేసిన ఈ ప్లాంట్ ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్ అని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 37,200 అంగన్‌వాడీలకు టీఎస్ ఫుడ్‌లో తయారవుతున్న బాలామృతం, బాలమృతం ప్లస్ అందించడం ద్వారా రాష్ట్రంలోని చిన్నారులకు, గర్భిణీల్లో రక్తహీనత, మాల్ న్యూట్రిషన్‌ను అధిగమించడం జరిగింది అని తెలిపారు. దీంతో మాతా శిశు మరణాల రేటు పూర్తిగా తగ్గిందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్లలో అమలవుతున్న కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి ఉద్ఘాటించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ప్రాధాన్యమిస్తోంది. అంగన్‌వాడీ సిబ్బందికి రెండు దఫాలుగా భారీ మొత్తంలో వేతనాలు పెంచుకున్నామని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి. టిఎస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ఆంధ్ర షర్మిలకు డిపాజిట్ కూడా దక్కదు

- ఓయూ జేఏసీ చైర్మన్ బండారు వీరబాబు

ఖమ్మం, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): పాలేరు ప్రజలు చాలా చైతన్య వంతులు ముమ్మాటికీ పాలేరులో ఎగిరేది గులాబీ జెండే అని, ఆంధ్ర షర్మిలకు కనీసం డిపాజిట్ దక్కదని వాళ్ళ నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఖమ్మం జిల్లాకు చేసిన అన్యాయాన్ని మేమింకా మర్చిపోలేదు అని ఓయూ జేఏసీ చైర్మన్ బండారు వీరబాబు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఉన్నప్పుడు సీతారామ ప్రాజెక్ట్, పాలేరు రిజర్వాయర్ కావాలనే నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. తెరాస అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత ఖమ్మం జిల్లా రూపురేఖలు మారిఎ ోయాయని జిల్లా అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొత్తం జిల్లాను నాశనం చేసి మైనింగ్ మాఫియాకు జిల్లాను తాకట్టు పెట్టారు. బయ్యారం గనులు వాళ్ళ అల్లుడికి తాకట్టు పెట్టారు. ఇప్పుడు వైఎస్ ఆత్మరూపంలో షర్మిల వచ్చి మళ్ళీ జిల్లాను ఆంధ్ర పెట్టుబడి దారులకు తాకట్టు పెట్టాలని చూస్తుందని దుయ్యబట్టారు. ఎప్పటికీ పాలేరు ప్రజలు ఆంధ్ర షర్మిలను నమ్మరని, కేవలం 8 సంవత్సరాలలో పాలేరులో 5వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. పాలేరు ప్రజలను మోసం చేయాలని చూస్తే తరిమి కొడతామని, వచ్చే ఎన్నికలలో గులాబీ జెండా రెపరెపాలడుతుంది అన్నారు. ఆంధ్ర షర్మిల పట్ల పాలేరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అతను విజ్ఞప్తి చేశారు.

కష్టాల్లో ఉన్న పేదలకు అండగా హెల్ టాటామని ట్రస్ట్

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సమాజ హితమే వరమావధిగా భావించిన సమాజ హితురాలు కాకమాను జ్యోతి కష్టాల్లో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్నారు. హెల్ టాటామని ట్రస్ట్ ద్వార అన్నార్థులకు అన్నదానం, నిరుపేదలకు బట్టలు దుప్పట్లు లాంటివి అందించి ఆపన్న హస్తాన్ని అందిస్తు సమాజం పట్ల తమకున్న బాధ్యతను గుర్తు చేసుకుంటున్నారు. మానవుడు భూమిపై పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు తమ పేరు గుర్తుండేలా చేతనైన వరకు సామాజిక సేవలు చేసి పదిమందికి ఆదర్శంగా నిలవాలని ఆమె తపన.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అభాగ్యులను అభాగ్యులను చేరదీయడం ఆమె నైజం.ఆమె చేస్తున్న సామాజిక సేవలు నేటి తరంతో పాటు భవిష్యత్ తరాల వారికి ఆదర్శం నిలుస్తాయనడం లో అతిశయోక్తి లేదు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి హెల్త్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మేడ్చల్ జిల్లా జవహార్ నగర్, స్వామి నగర్ ప్రాంతాలలో సేవలను అందిస్తున్నారు. ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె కోరుకుంన్నారు.ఇందులో బాగంగా ఆమె నేడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలంగుల వెంకటయ్య పాలంగుల వెంకటమ్మ జోహార్ నగర్ సర్వే నంబర్ 12 నరసింహ కుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్ టాటా మణి దారెటబుల్ ట్రస్ట్. చైర్ పర్సన్, ఫౌండర్ కాకుమాను జ్యోతి పాల్గొన్నారు.

అభ్యోనం
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయగానసభ



ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
శ్రీ దాస్యం సేనాధిపతి గారు
రచించిన
ఇప్పుడిప్పుడే...
కవితా సంపుటి ఆవిష్కరణ
ఆదివారం 18-12-2022, ఉ॥ 10 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.స.(ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాస్, సంపాదకులు నేటినిజం పత్రిక
ప్రత్యేక అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
విశిష్ట అతిథులు : డా॥ అమ్మంగి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తొలి కాళోజీ పురస్కార గ్రహీత
ఆచార్య కడారు వీరారెడ్డి, ప్రముఖ కవి పూర్వ ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం
గౌరవ అతిథి-పుస్తక పరిచయం : శ్రీ మౌనశ్రీ మల్లిక్ ప్రముఖ కవి, సినీ గేయ రచయిత
కృతి స్వీకర్త : శ్రీమతి దాస్యం గీతారాణి

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) అధ్యక్షులు, కిన్నెర
మద్దాల రఘురామ్ కార్యదర్శి, కిన్నెర
కళాశారద కార్యదర్శి, త్యాగరాయగానసభ

చరిత్రలో నేటినిజం

నేటి ప్రగతి రథానికి పెన్షనర్లు కందెనగా ఉపయోగపడాలి

(17 డిసెంబర్ 'జాతీయ పెన్షనర్ల దినం' సందర్భంగా)

ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు అందించే నెలసరి పెన్షన్ ఎవరి దయ, భిక్ష, బహుమానం లేదా ఎక్స్‌గ్రేషియా కాదని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై వి చంద్రచూడ్ 17 డిసెంబర్ 1983న డి యస్ సతారా కేసు విచారణ సందర్భంగా సంచలనాత్మక తీర్పును ఇచ్చారు. ఉద్యోగిగా వ్యక్తి అందించిన అమూల్య సేవలను గుర్తించి ఇచ్చే గౌరవప్రదమైన ఆర్థిక వెసులుబాటే నెలసరి పెన్షన్ అని తీర్పులో స్పష్టం చేయబడింది. పెన్షనర్లకు మైలురాయిగా నిలిచిన ఈ తీర్పును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 17 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా 'జాతీయ పెన్షనర్ల దినం' ఘనంగా పాటించడం ఆనవాయితీగా మారింది. ఉద్యోగి తన జీవితంలో అతి ముఖ్యమైన వయసు, సమయాలను సంస్థ ప్రగతికి దారపోసి, సమాజోన్నతికి అనుక్షణం తపించిన నిస్వార్థ సేవకులుగా పెన్షనర్లు వెలకట్టలేని శక్తియుక్తులను అర్పిస్తారు. ఇలాంటి ఆదర్శ మూర్తులను జీవిత చరమాంకంలో గౌరవం, సంక్షేమం, ఆరోగ్యం, ఆనందం, ఆర్థిక వనరులు కల్పించడం మన కనీస కర్తవ్యమని తెలుసుకుంటూ, వారికి వృద్ధాప్యంలో ఊత కర్రగా సమాజం తన బాధ్యతలను స్వీకరించాలి.

పెన్షనర్ల వృత్తి నైపుణ్యాలు అపారం:

దేశవ్యాప్తంగా 58 మిలియన్లకు పైగా సీనియర్ సిటిజన్లు వివిధ రకాలైన పెన్షన్లు పొందుతున్నారు. ఉద్యోగి వేతనంలో దాదాపు సగం వరకు పెన్షన్‌గా జీవితకాలం ఇవ్వబడుతున్నది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు పెన్షన్లను భారంగా భావించరాదని, అది వారి బాధ్యతని మరువరాదు. పింఛన్లు పొందుతున్న సీనియర్ సిటిజన్ల అపార కార్యాలయ అనుభవం, వృత్తి నైపుణ్యం, కార్యదక్షతలను దేశాభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు వినియోగించుకోవాలి. పెన్షనర్లు స్వచ్ఛంధ సేవకులుగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పెన్షనర్లను జాతి విలువైన మేధో సంపదగా పరిగణించి, సమాజాభివృద్ధిలో భాగం చేయాలి. వయోవృద్ధ పెన్షనర్ల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తమ పౌరులకు వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, పలు వ్యాధిగ్రస్థులకు ఆసరా లాంటి పలు రకాల నెలసరి పెన్షన్లను అందిస్తున్నారు.

పెన్షన్లు పలు రకాలు:

భారతదేశంలో పెన్షన్లు 3 రకాలుగా అమలు అవుతున్నాయి. ఉద్యోగులకు అందించే సాధారణ పెన్షన్, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధారిత పెన్షన్, అసంఘటిత రంగంలో నేషనల్ సోషియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ఆధారిత పెన్షన్లు అందించబడుతున్నాయి. 01 జనవరి 2004 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వేతర రంగ ఉద్యోగులకు కూడా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపియస్) అమలులోకి వచ్చింది. భారత కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్' పేరుతో ఫిబ్రవరి 2019 నుంచి అసంఘటిత శ్రామికవర్గాలకు నెలసరి రూ: 3,000/-ల పెన్షన్ ఇస్తున్నారు.

ఆరోగ్యం, ప్రయాణాలు, పన్ను రాయితీలు, సంరక్షణ కేంద్రాలు, వినోద విహార ఏర్పాట్లు లాంటి చేయూతలు పెన్షనర్లకు అందించాలి. నిన్నటి ప్రగతి రథానికి ఇంధనంగా పని చేసిన ఉద్యోగులను నేటి ప్రగతి రథచక్రాల కందెనలుగా పెన్షనర్ల సేవలను తీసుకోవాలి. ప్రతి పౌరుడు తన శక్తియుక్తుల ఆధారంగా దేశాభివృద్ధిలో భాగం కావడంతో జాతి ఉన్నతి సులభతరం అవుతుందని మరువరాదు. పెన్షనర్లు పనికిరాని వారు కాదని, అపార పనిమంతులని గుర్తించిన సమాజం సరైన దిశలో ప్రయాణిస్తుందని నమ్మాలి.

డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆగ్రా, బారాబంకీలలో చెప్పుల తయారీ మెషీన్లు & 200 తేనెటీగల పెట్టెలను పంపిణీ చేసిన కెవిఐసి చైర్మన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఆగ్రా జిల్లాలోని లెదర్ పైలట్ ప్రాజెక్టు కింద చెప్పుల తయారీ యంత్రాలను, గ్రామీణ పరిశ్రమాభివృద్ధి పథకం కింద బారాబంకి జన్‌పద్ లో తేనెటీగల పెట్టెలను డిజిటల్ మాధ్యమం ద్వారా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్‌కుమార్ 13 డిసెంబర్ 2022న పంపిణీ చేశారు.

హనీ మిషన్ కింద బుధవారం 200 తేనెటీగల పెట్టెలను, పరికరాల కిట్లను అందుకున్న లబ్ధిదారులకు బారాబంకీ జిల్లాలోని విష్ణవ్, జ్ఞాన్ అన్న రెండు స్వయం సహాయక బృందాలు 5 రోజుల శిక్షణను ఇచ్చాయి.

ఈ సందర్భంగా, కెవిఐసి చైర్మన్ తేనెటీగల పెంపకం పనిలో వచ్చే సమస్యల గురించి లబ్ధిదారులతో ముచ్చటించి, వారి ప్రాంతంలో తేనెటీగల పెంపకం పనిని ముందుకు తీసుకువెళ్ళవలసిందిగా ప్రోత్సహించారు. అనంతరం, వారి గురించి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుని, వారు చేస్తున్న పనిని ముందుకు తీసుకుపోవలసిందిగా ప్రోత్సహించారు.

ఇందుకు అదనంగా, లెదర్ క్రాఫ్ట్ మిషన్ కింద ఆయన చెప్పుల తయారీ మెషీన్లను, పరికరాలను 10 మంది లబ్ధిదారులకు అందించారు. వారు దీనికి సంబంధించి ఆగ్రా జిల్లాలోని సిఎఫ్‌టిఐ ఆగ్రా లో 50 రోజుల శిక్షణ పొందారు. లబ్ధిదారులతో ముచ్చటిస్తూ, వారి వద్ద నుంచి వారికందించిన శిక్షణ గురించి ప్రాథమిక సమాచారాన్ని తీసుకోవడమే కాక, ఈ ప్రాజెక్టు సహాయాన్ని తీసుకుని లెదర్ పరిశ్రమను ఏర్పాటు చేయవలసిందిగా వారికి ప్రేరణను ఇచ్చారు. ప్రధానమంత్రి దార్శనికత అయిన స్వావలంబన కలిగిన భారత్‌ను అన్న కలను నెరవర్చేందుకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా, స్వయం ఉపాధికి సంబంధించి నూతన అవకాశాలను సృష్టించే ప్రయత్నం చేస్తోందని చైర్మన్ ఉద్ఘాటించారు. ప్రధాన రాష్ట్ర కార్యాలయం లక్నో, మీరట్ డివిజనల్ ఆఫీస్ అధికారులు, ఉత్తర్‌ప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు, సిఎస్ఐఆర్ ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి పేదవాడు పండుగను సంతోషంగా జరుపుకోవాలి

మెదక్, డిసెంబర్ 16: నేటినిజం ప్రతినిధి): ప్రతి పేదవాడు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం క్రిష్టమస్ గిఫ్ట్ ప్యాక్ లు అందజేస్తున్నదని మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. అన్ని మతాలు, వర్గాలను సమానంగా గౌరవిస్తూ పేదవాడు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలని అధికారికంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ కొత్త బట్టలను అందజేస్తున్నదని అన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక వైస్రాయ్ గార్డెన్ లో మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ కానుకల పంపిణి కార్యక్రమంలో పాల్గొని క్రిష్టమస్ కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచమంతా శాంతియుతంగా , ప్రేమ పూర్వకంగా ఉండాలని, ప్రేమను అందరికి పంచాలని, త్యాగం, ప్రేమ గొప్పతనాన్ని, మనకు తెలిపిన త్యాగశీలి, దయామయుడు యేసు ప్రభువని, ఆయన దయ, దీవెన,కరుణా కటాక్షాలు ఎల్లపుడు అందరిపై ఉండాలని వేడుకుంటూ ఆ యేసు ప్రభువు బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలని హితవు పలికారు. జిల్లా వాసులు ఎంతో ప్రేమ మూర్తులని, అందరు కలిసిమెలిసి జీవిస్తారని అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చి తో పటు ఖిల్లా, ఏడుపాయల జిల్లా కీర్తిని ఇనుమడింపజేస్తున్నాయని అన్నారు. నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడ్డ తరువాత పట్టణాన్ని అందమైన రోడ్లతో సుందరీకరించుకుంటున్నామని అన్నారు. ఇటీవల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని రికార్డు స్థాయిలు 407 కాన్పులు చేశామని, రైల్ వచ్చిందని, త్వరలో జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు కానుందని, సకల సౌకర్యాలతో నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు నిర్మించుకుంటున్నామని అన్నారు. అక్కడక్కడా మిగిలిపోయిన అర్హులైన మరికొందరికి పింఛన్లు అందిస్తామని, స్వంత జాగా కలిగిన వారికి ఇల్లు కట్టుకోవడానికి 3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. పల్లె ప్రగతి, పట్టాణ ప్రగతి ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా వేయి మంది క్రైస్తవులకు క్రిస్టమస్ కానుకలు అందజేశారు. క్రైస్తవ సోదరుల విజ్ఞప్తి మేరకు స్మశాన వాటిక కు స్థలం, కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా మైనారిటీ అధికారి జెంలా నాయక్, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, మెదక్ నియోజక వర్గ క్రిస్టియన్ సెలెబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు రెవరెండ్ సంజీవరావు, అశోక్, కౌన్సిలర్లు , కో అప్షన్ సభ్యులు, పాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడి దగ్గర భారీగా విదేశీ కరెన్సీ.. ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డ నిందితుడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: అక్రమంగా విదేశీ కరెన్సీ తీసుకొచ్చిన ఓ వ్యక్తి ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డాడు. విదేశాల నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఓ ప్రయాణికుడి తీరు అనుమానాస్పదంగా కనిపించడంతో.. ఎయిర్‌పోర్టులోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) అధికారులు అతని లగేజీని తనిఖీ చేశారు.అతని బ్యాగ్ కింద భాగంలోని ఒక పొరలో విదేశీ కరెన్సీ ఉన్నట్లు గుర్తించారు. ఆ నగదును వెలికి తీయగా 30 వేల అమెరికన్ డాలర్‌లు, 300 యూఏఈ దీరమ్‌లు లభించాయి. ఆ కరెన్సీ విలువ భారత కరెన్సీలో రూ.25 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నిందితుడు దీపక్ జరమ్‌దాస్ తేజ్వానీని అదుపులోకి తీసుకున్నారు.

క్రెమ్లిన్ దాడిలో పూర్తిగా ధ్వంసమవుతోన్న ఉక్రెయిన్

-రష్యాను నిలువరించేందుకు ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికులు

న్యూ డిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. క్రెమ్లిన్ దాడిలో ఉక్రెయిన్ పూర్తిగా ధ్వంసమవుతోంది. రష్యాను నిలువరించేందుకు అక్కడి సైనికులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై ఉక్రెయిన్ కమాండ్ ఇన్ చీఫ్ జనరల్ వలేరీ జాలుజ్నీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2023 తొలి నెలల్లో రష్యా భీకర దాడులకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు

. ఇటీవల బ్రిటీష్ వీక్లీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో రష్యా భీకర దాడులకు పాల్పడొచ్చు. జనవరి చివర్లో దాడులు మొదలైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం రష్యా దాడులను తగ్గించడం కూడా యుద్ధ వ్యూహంలో భాగమే. ఈ గ్యాప్‌లో తమ సైనిక బలగాలను పెంచుకోవడం ద్వారా మళ్లీ యుద్ధానికి పూర్తి స్థాయిలో సిద్ధమవుతుంది. యుద్ధానికి సంబంధించి ఇది చాలా వ్యూహాత్మక నిర్ణయం. ప్రస్తుతం రష్యా రెండు లక్షల మంది సైనికులను సిద్ధం చేసుకుంటోంది. రాజధాని కీవ్‌పై రష్యా దళాలు మరోసారి విరుచుకుపడతాయనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు' అని చెప్పుకొచ్చారు.అయితే ప్రస్తుతం తమ ముందున్న ప్రధాన లక్ష్యం ఫ్రంట్‌లైన్‌ను కాపాడుకోవడమే అని వలేరీ జాలుజ్నీ అన్నారు. రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకుని అందుకు పూర్తి సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. రష్యా మరోసారి విరుచుకుపడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్ని ట్యాంకులు, ఆయుధాలు, సైనికులు కావాలనే విషయంలో తాము కూడా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. 'మా భూభాగాన్ని కొంత కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేము. యుద్ధంలో మా శత్రువును జయిస్తామనే నమ్మకం మాకు ఉంది. అయితే మాకు యుద్ధ వనరులు చాలా అవసరం. 300 యుద్ధ ట్యాంకులు, 600 నుంచి 700 వరకు ఇన్ఫాంట్రీ ఫైటింగ్ వెహికిల్స్ 500 హోవిట్జర్‌లు అవసరం' అని అన్నారు.

కేజీఎఫ్ నుంచి బంగారం వెలికి తీయాలని యోచిస్తోన్న కేంద్రం

న్యూ డిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గతంలో శుద్ధి చేసిన ఖనిజం నుంచి బంగారం వెలికి తీయాలని యోచిస్తోంది కేంద్ర ప్రభుత్వం .కేజీఎఫ్ లో 2.1 బిలియన్ డాలర్ల విలువైన బంగారం నిక్షేపాలు ఉన్నాయని మోదీ సర్కార్ భావిస్తోంది. బంగారాన్ని వెలికి తీసేందుకు ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని కేంద్రం ప్లాన్ చేస్తోంది. బంగారంతో పాటు పల్లాడియంను కూడా వెలికి తీయాలని కేంద్రం భావిస్తోంది. అయితే కోలార్ గోల్డ్ మైన్స్ లో బంగారం నిక్షేపాలను వెలికితీసే ప్రక్రియ 20 ఏళ్ల క్రితమే కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. అయితే బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ కోలార్ గోల్డ్ మైన్స్ పై ఆసక్తి చూపిస్తుంది. ఇందులో భాగంగానే కేజీఎఫ్ లో నిల్వ ఉన్న 50 మిలియన్ల శుద్ధి చేసిన ఖనిజం నుంచి బంగారం వెలికి తీసేందుకు బిడ్లను ఆహ్వానించేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందని సమాచారం.శుద్ధి చేసిన ఖనిజం నుంచి బంగారాన్ని వెలికి తీసే కంపెనీలను రాబోయే నాలుగు నెలల్లో బిడ్లకు ఆహ్వానించాలని కేంద్రం సమాలోచనలు చేస్తుందని ప్రచారం జరుగుతోంది. బంగారాన్ని వెలికి తీసే సమర్థత విదేశాల్లోనే ఎక్కువగా ఉందని దీంతో ఆ కంపెనీలతో స్వదేశీ కంపెనీలు ఒప్పందం కుదుర్చుకొని లేదా కన్సార్షియం ఏర్పాటు చేసుకొని బంగారాన్ని వెలికి తీసేందుకు బిడ్లు దాఖలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.గతంలో కేజీఎఫ్ నుంచి మట్టిని సేకరించిన తర్వాత గుట్టలుగా పోయారు. దీంతో కేజీఎఫ్ చుట్టూరా 13 గుట్టలు పేరుకుపోయాయి. వీటి నుంచి బంగారం వెలికి తీసేందుకు కేంద్రం టెండర్లు ఆహ్వానించబోతుంది. 50 మిలియన్ల మట్టిని ఇప్పటికే సంబంధిత అధికారులు పరిశీలించారు.ఇక్కడి మట్టి 25 టన్నుల బంగారం నిమ్మణులు అంచనా వేసి కేంద్రానికి నివేదించారు.ప్రపంచవ్యాప్తంగా బంగారాన్ని చైనా తర్వాత భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకుంటోంది. భారత్ లో బంగారం డిమాండ్ ను తగ్గించడానికి కేంద్రం ఇటీవల సుంకాన్ని సైతం భారీగా పెంచింది. ఈ క్రమంలో కేజీఎఫ్ గనులపై సైతం కేంద్రం దృష్టి సారించిందని తెలుస్తోంది. ఏది ఏమైనా దాదాపు 20 ఏళ్ల తర్వాత కేజీఎఫ్ తలుపులు తెరుచుకోనుండటం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.

ఇస్రో, తన వాణిజ్య విభాగాల ద్వారా గత 5 సంవత్సరాలలో 19 దేశాలకు చెందిన 177 విదేశీ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించినట్టు వెల్లడించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ?ఇస్రో తన వాణిజ్య విభాగాల ద్వారా ,గత 5 సంవత్సరాలలో 19 దేశాలకు చెందిన 177 విదేశీ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించినట్టు

కేంద్ర భూ విజ్ఞాన శాఖ (స్వతంత్ర) ,ప్రధానమంత్రి కార్యాలయ సహాయమంత్రి, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్లు, అటామిక్ ఎనర్జీ, అంతరిక్షశాఖల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

ఈ మేరకు రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ డాక్టర్ జితేంద్ర సింగ్, 2018 జనవరి నుంచి 2022 నవంబర్ వరకు ఇస్రో 177 విదేశీ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించిందని, ఇవి ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, కొలంబియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్,ఇజ్రాయిల్, ఇటలీ, జపాన్ లిథుయేనియా, లక్సంబెర్గ్, మలేసియా, నెదర్లాండ్స్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, సింగపూర్, స్పెయిన్ , స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్డమ్, అమెరికా దేశాలకు చెందినవని తెలిపారు. వీటిని పిఎస్ఎల్వి , జిఎస్ఎల్వి ?ఎంకె3 లాంచర్ల ద్వారా వాణిజ్య ఒప్పందంలో భాగంగా ప్రయోగించినట్టు ఆయన తెలిపారు.

177 విదేశీ ఉపగ్రహాలను 2018 జనవరి నుంచి 2022 నవంబర్ మధ్య ప్రయోగించడం జరిగిందని, వీటి ద్వారా సుమారు 94 మిలియన్ల అమెరికన్ డాలర్లు, 46 మిలియన్ల యూరోల

విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడం జరిగిందని తెలిపారు. అంతరిక్ష రంగ సంస్కరణల గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ జితేంద్ర సింగ్, 2020 జూన్లో పెద్ద ఎత్తున సంస్కరణలు ప్రకటించడం జరిగిందని, దీనిద్వారా ప్రభుత్వేతర సంస్థలు ఈ రంగంలో పాల్గొనేందుకు వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇది అంతరిక్ష కార్యకలాపాలకు వాణిజ్య ప్రాధాన్యత లభిస్తోందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటాను గణనీయంగా పెంచేందుకు అన్ని చర్యలూ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా ,ఎల్వీఎం 3 రూపంలో ఇండియా భారీ వాణిజ్య ప్రయోగం నిర్వహించిదని, దీనిద్వారా 36 ఆన్ వెబ్ ఉపగ్రహాలు ప్రయోగించామని, ఇటీవల సబ్ ఆర్బిటల్ లాంచ్ని స్ట్రెరూట్ ఎయిరో స్పేస్ ప్రైవేటు సంస్థ చేపట్టిందని తెలిపారు. ఈ తరహా ప్రయోగాగాలలో ఇది ప్రథమమని ఆయన తెలిపారు.

దీనికితోడు, ఇన్ స్పేస్ అనేది ప్రభుత్వేతర సంస్థల ఎండ్ టు ఎండ్ స్పేస్ కార్యకలాపాల నిర్వహణకు సింగిల్ విండో ఏజెన్సీ గా వ్యవహరిస్తుంది. ఫలితంగా అంతరిక్ష కార్యకలాపాలపై స్టార్టప్ కమ్యూనిటీకి పెద్ద ఎత్తున ఆసక్తి పెరిగింది. ఇప్పటివరకు 111 స్టార్టప్ లు ఇన్ స్పేస్ డిజిటల్ ప్లాట్ఫారంపై రిజిస్టర్ చేయించుకున్నాయి.

గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం అంతరిక్ష కార్యక్రమాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు, ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. భూ పరిశీలన, ఉపగ్రహ కమ్యూనికేషన్, అంతరిక్ష విజ్ఞాన రంగాలలో అంతరిక్ష వ్యవస్థల అభివృద్ధి , వాటిని సాకారం చేసే దిశగా గణనీయ అభివృద్ధి సాధించినట్టు ఆయన తెలిపారు. వివిధ ఉపగ్రహ ప్రయోగ వాహనాలను విజయవంతంగా ప్రయోగించడంతోపాటు, భవిష్యత్ ఉపగ్రహ ప్రయోగ వాహనాలకు సంబంధించి, అభివృద్ధి, ప్రధాన సాంకేతిక అంశాల పరిశీలన ,వాటిని సాకారం చేయడం, వంటివి కూడా గడచిన ఐదు సంవత్సరాల కాలంలో సాధించినట్టు ఆయన తెలిపారు.

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి!

న్యూఢిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జమిలి ఎన్నికలే మేలని కేంద్ర ప్రభుత్వం మరోసారి అభిప్రాయపడింది.

రాజ్యసభలో సభ్యుల ప్రశ్నకు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు జవాబిచ్చారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 1951, 1952, 1957, 1962, 1967లో జమిలి ఎన్నికలు జరిగాయని తెలిపారు. 1968, 69లో పలు అసెంబ్లీలు నిర్ణీత గడువు కంటే ముందే రద్దుకావడంతో జమిలి ఎన్నికలకు అంతరాయం కలిగిందని రిజుజు చెప్పారు. విడివిడిగా ఎన్నికల నిర్వహణతో బడ్జెట్ పెరిగిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిపాలనలో సుస్థిరత కోసం జమిలి ఎన్నికలే మేలంటూ లా కమిషన్ తన 170వ నివేదికలోనూ సూచించిందని కేంద్రం తెలిపింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావిస్తూనే ఉన్నారు. అనేక మంది మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. అయితే జమిలి ఎన్నికల నిర్వహణపై కొన్ని పార్టీల నేతల్లో ఇప్పటికే అపోహలు, ఆందోళనలున్నాయి. వారి ఆందోళనలను తొలగించేందుకు కేంద్రం మరింత కసరత్తు చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా మరింత చైతన్యం తీసుకురావాల్సి ఉంటుందని రాజకీయ పండితులు సూచిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

మెదక్, డిసెంబర్ 16: నేటినిజం ప్రతినిధి):రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఇంజనీరింగ్, పోలిసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఏటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడంతో పాటు క్షతగాత్రులు మృత్యువాత పడుతుండడం బాధాకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలతో పాటు ప్రతి ఒక్కరు కూడా రోడ్డు నిబంధనలు తు.చ. తప్పక పాటిస్తే ప్రమాదాలు నివారించడంతో పాటు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా నివారించగలిగిన వారమవుతామని అన్నారు. రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణాలు అధికంగా మలుపులు ఉండడం, ప్రమాద హెచ్చరికలు, స్పీడ్ నియంత్రణ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు అవసరమైన చోట లేకపోవడం, యూ టర్న్ చి మలుపులు కనిపించకపోవడం, డ్రైవర్ల తప్పిదాలు, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటివని అన్నారు. మనోహరాబాద్ నుండి తూప్రాన్ , చేగుంట, రామాయంపేట జాతీయ రహదారితో పాటు నరసాపూర్ -మెదక్ రహదారి వెంట గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. పెద్దశంకరంపేట అంకోలా జాతీయ రహదారి పెట్రోల్ బంక్ వద్ద యు టర్న్ ఏర్పాటు చేయాలని, అల్లాదుర్గ్, బోడమటపల్లి సర్వీస్ రోడ్డు అనుసంధానం చేయాలని, జమ్మికుంట వద్ద ఇరుకుగా ఉన్న వంతెన వద్ద లైటింగ్ ఉండేలా చూడాలని రమేష్ సూచించారు. రహదారులపై రక్షణగా ఏర్పాటు చేసిన సైడ్ గ్రిల్ తొలగించవద్దం, పశువులు రోడ్లపై తిరుగాడకుండా చూడాలని లేకుంటే జరిమానా విధించడంతో పాటు శిక్ష పడుతుందని ప్రజలలో అవాహగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. నర్సాపూర్ నుండి కొల్చారం మధ్య క్షతగ్రాతులను తక్షణ వైద్య సహాయం నిమిత్తం అంబులెన్స్,రహదారుల వెంట బయో వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలని, రోడ్డు మసకగా ఉన్న ప్రాంతాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన ప్రాంతాలలో రేడియం సైన్ బోర్డులు, సి.సి. కెమెరాల ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులకు సూచంచారు. బంగారమ్మ దేవాలయం, కూచారం వద్ద పసుపుచారాలు ఏర్పాటు చేయాలని, చెట్ల తిమ్మాయిపల్లి, వడియారం బై పాస్ రోడ్ల దగ్గర హై మాక్స్ లైట్లు వెలిగేలా చూడాలన్నారు. నర్సాపూర్- మెదక్ రహదారిలో అవసరమైన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్ వేయాలని, మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు దగ్గర రహదారిని సరిచేస్తూ సర్కిల్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఉన్నత స్థాయిలో అనుమతులు, నిధుల మంజూరుకు పంపిన ప్రతిపాదనలు అందజేస్తే తగు చర్య తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్ అండ్ బి డీఈఈ వెంకటేశం, జాతీయ ప్రాధికార సంస్థ మేనేజర్ తరుణ్ కుమార్, హైవే సీనియర్ ఇంజనీర్ ఏడుకొండలు, కిరణ్ కుమార్, లక్ష్మం, జిల్లా ఆబ్కారీ అధికారి రజాక్ , సి.ఐ. మధు, ఎస్.ఐ. లు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ కథా కార్యశాల

రెండు రోజుల శిక్షణా తరగతులు
(కవిసమ్మేళనం సాహిత్

నీరవ్ మోదీకి బ్రిటన్ కోర్టులో చుక్కెదురు.. ఇప్పుడిక ఇండియాకే!

లండన్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత్ నుంచి పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి బ్రిటన్ కోర్టులో చుక్కెదురైంది. తనను భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు లండన్ హైకోర్టు నిరాకరించింది. గుజరాత్‌కు చెందిన 51 ఏళ్ల నీరవ్ మోదీ రూ. 11 వేల కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ వివరాలు బయటపడడానికి ముందే 2018లో ఆయన భారత్ నుంచి పరారయ్యారు.తనను కనుక భారత్‌కు అప్పగిస్తే ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు వస్తాయని ఆయన వాదించారు. అయితే, ఆయన వాదనను కోర్టు కొట్టివేసింది. నీరవ్ మానసిక పరిస్థితి, ఆయన ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందన్న కారణంతో ఆయనను భారత్‌కు అప్పగించడం అన్యాయంగా, లేదంటే అణచివేతకు గురిచేస్తుందన్న విషయంతో తాము ఏకీభవించలేమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. చట్టపరమైన ఖర్చుల కింద దాదాపు రూ. 1.5 కోట్లు చెల్లించాలని నీరవ్‌ను ఆదేశించింది.

స్థిరంగా కొనసాగుతోన్న అల్పపీడనం..

–తమిళనాడు, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో భారీ వర్షాలు

విశాఖపట్నం డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: హిందూ మహాసముద్రం దానికి ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది పశ్చిమంగా పయనించి గురువారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారనున్నది. తరువాత రెండు రోజుల పాటు పశ్చిమంగా పయనిస్తుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం ప్రభావంతో ఈశాన్య రుతుపవనాలు చురుగ్గా మారి ఈనెల 20వ తేదీ తరువాత తమిళనాడు, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంటున్నారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. కాగా గురువారం కోస్తా, రాయలసీమల్లో వాతావరణం పొడిగా ఉంది. రానున్న 24 గంటల్లో కూడా పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే మధ్య భారతంలో నెలకొన్న చలి గాలుల తీవ్రతతో శివారు ప్రాంతాలు, ఉత్తరాంధ్రలోని ఏజెన్సీ ప్రాంతంలో చలి తీవ్రత పెరిగింది. ఆరోగ్యవరంలో 17.5. డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది

కాప్ 27 మరియు వాతావరణ న్యాయానికి భరోసా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ (జఐఈఅఅఅ), క్యోటో ప్రోటోకాల్ మరియు పారిస్ ఒప్పందంలలో భారతదేశం ఒక పక్షం. పారిస్ ఒప్పందం ప్రకారం, ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక అభివృద్ధి పూర్వ స్థాయిల కంటే 2లీ సి తక్కువగా ఉంచడం మరియు ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5లీ సి కి పరిమితం చేసే ప్రయత్నాలను కొనసాగించడం అనే దీర్ఘకాలిక ఉష్ణోగ్రత లక్ష్యం అంగీకరించబడింది. పారిస్ ఒప్పందాన్ని ఆమోదించే దేశాల ద్వారా. ఈ సంవత్సరం విడుదలైన యూ ఎన్ ఎఫ్ సీ సీ (జఐఈఅఅఅ) సెక్రటేరియట్ యొక్క జాతీయంగా నిర్ణయించబడిన సహకారాల (ఐఆఅలు) సంశ్లేషణ నివేదిక ప్రకారం, అన్ని దేశాలు ప్రస్తుత కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తే, ఇప్పటికీ దీర్ఘకాలిక ఉష్ణోగ్రత లక్ష్యం 2లీ సి కంటే ఎక్కువగానే ఉంటుంది. పారిస్ ఒప్పందం ఉష్ణోగ్రత లక్ష్యాల సాధన అనేది యూ ఎన్ ఎఫ్ సీ సీ (జఐఈఅఅఅ) యొక్క ఆర్టికల్ 3.1 మరియు పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 4.4 ప్రకారం, మరియు 2020కి ముందు వారి ఉపశమన బాధ్యతలు మరియు నిబద్ధత లో వారి లోటును అధిగమించడం, తగ్గించడంలో వాతావరణ ఆర్థిక సహకారం, టెక్నాలజీ బదిలీ మరియు సామర్థ్య శిక్షణ ఏర్పాటు వంటి కీలక అంశాలు ముందంజలో ఉన్న అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడి ఉంటుంది.

ప్రస్తుత ఉష్ణోగ్రత పెరుగుదలకు భారతదేశం తరపున మనకు కనీస బాధ్యత ఉన్నప్పటికీ, సంబంధిత సామర్థ్యాలలో న్యాయ సమానత్వం మరియు సూత్రం ఆధారంగా సాధారణమైన బాధ్యతలతో పాటు భిన్నమైన బాధ్యతలు మరియు మెరుగైన పర్యావరణ ఆశయం కోసం ప్రతి ప్రయత్నం చేపట్టబడుతుంది. వీటిలో భారతదేశం యొక్క వర్తమాన ఎన్ డీ సీ లు మరియు మరియు 2070 నాటికి నికర–సున్నా హామీ ప్రకటన కనుగుణంగా విస్తృత శ్రేణి కార్యక్రమాలు, ప్రణాళికలు మరియు పథకాలతో దేశీయ వాతావరణ చర్యలో అద్భుతమైన ప్రయత్నాలు ఉన్నాయి.

ఇటీవల ముగిసిన యూ ఎన్ ఎఫ్ సీ సీ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (అూఖ 27) యొక్క 27వ సెషన్‌ను 'అమలు కాప్'గా పేర్కొన్నారు. కాప్ 27 ప్రధాన ఫలితాలు నష్టాలు, నష్టం నిధిని ఏర్పాటు చేయడం మరియు తగ్గించడం కోసం కార్యక్రమాలు, వ్యవసాయంలో పరివర్తన మరియు వాతావరణ చర్యలపై నిర్ణయం తీసుకోవడం తో పాటు ఇతర విషయాలను చర్చించింది.భారతదేశం న్యాయం ధర్మం ఆధారం గా ప్రధాన స్రవంతి జాతీయ పరిస్థితులు మరియు వ్యవసాయంలో అనుసరణకు సంబంధించిన జాగరూకత , నికర సున్నా మరియు ఉద్గార తగ్గింపు లక్ష్యాలపై ఏదైనా నిర్దిష్ట ఫలితాలను అనుసరించేటప్పుడు న్యాయబద్ధ ప్రయత్నాలు చేస్తుంది. ప్రపంచ కార్బన్ బడ్జెట్‌లోని న్యాయమైన వాటా కు మద్దతు ఇవ్వడం నష్టానికి నిధుల ఏర్పాట్లపై దృష్టి పెట్టడం వంటివి ఉన్నాయి. 'షర్మ్ ఎల్–షేక్ అమలు ప్రణాళిక' పేరుతో తీసుకున్న నిర్ణయంలో స్థిరమైన ఉత్పత్తి మరియు వినియోగం యొక్క స్థిరమైన నమూనాలతో పాటు స్థిరమైన జీవనశైలికి పరివర్తన యొక్క ఆవశ్యకతను చేర్చడానికి భారతదేశం యొక్క ప్రయత్నాలతోనే సాధ్యమయ్యింది. కాప్ 27 లో భారతదేశం యొక్క చర్చలు న్యాయ సూత్రబద్ధ పునాది అధారంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ శాస్త్రంపై ఆధారపడి అభివృద్ధి చెందిన దేశాల దృష్టిని వారి నెరవేర్చని ప్రమాణాలు పైకి ఆకర్షించడానికి ప్రయత్నం చేశాయి. ప్రపంచ జనాభాలో 80% కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్న జీ 77+చైనా న్యాయమైన మరియు సమానమైన ఫలితాలను అందించడానికి ఏకమైంది. కాప్ 26 మరియు కాప్ 27లో, వాతావరణ ఆర్థిక సహకారం లో అభివృద్ధి దేశాలు తమ హామీలు నెరవేర్చడంలో విఫలమైనందుకు అత్యంత విచారం మరియు ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేసిన నిర్ణయాలకు భారతదేశం సహకరించింది

జీ 77+చైనా సభ్యులు, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, భారతదేశం మరియు చైనా (బేసిక్) సంకీర్ణం మరియు భావ సారూప్య దేశాల కూటమి యొక్క సహకార ప్రయత్నం నష్టం, న్యాయం, ఆర్థిక సహకారం, అనుసరణ మరియు ఇతర సమస్యలపై సానుకూల ఫలితాలకు దారితీసింది. మూడు సంకీర్ణాల్లోనూ భారత్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల చారిత్రక బాధ్యత యొక్క ప్రాముఖ్యత, న్యాయ సూత్ర ప్రాముఖ్యత, ఉమ్మడి కానీ విభిన్నమైన బాధ్యతలు మరియు సంబంధిత సామర్థ్యాలు, న్యాయమైన అభివృద్ధి చెందుతున్న దేశాల వారి హక్కులను నిర్ధారించడం ద్వారా సమానత్వం, వాతావరణ న్యాయం యొక్క సూత్రాల కార్యాచరణను భారతదేశం ప్రపంచ కార్బన్ బడ్జెట్‌లో సమానమైన వాటా ఈ సంకీర్ణ దేశాల ముందుకు నిలకడగా తెచ్చింది. భారతదేశం యొక్క ప్రయత్నాల ఫలితంగా, అభివృద్ధి చెందుతున్న దేశాలు సంయుక్త వినతులు, మంత్రివర్గంతో సహా వివిధ స్థాయిలలో ఇతర ఉమ్మడి ప్రకటనలు మరియు తీర్మానాలు రూపంలో ఈ సమస్యలను వివిధ మార్గాల్లో యూ ఎన్ ఎఫ్ సీ సీ కి ముందుకు తెచ్చాయి.

సి-డాట్, డాట్ మరియు టీ ఎస్ డీ ఎస్ ఐ సహకారంతో రెండు రోజుల ప్రపంచ ఐ ఓ టీ / ఎం 2 ఎం సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (అ–ఆూ) టెలికమ్యూనికేషన్స్ శాఖ, భారత ప్రభుత్వం మరియు టెలికమ్యూనికేషన్స్ స్టాండర్డ్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఇండియా (ూఆూఎ)తో కలిసి రెండు రోజుల ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ) ప్రగతి/మెషిన్ టు మెషిన్ (ఓ2ఓ) ప్రపంచ సమావేశాన్ని నిన్నటి నుంచి ఇక్కడ నిర్వహిస్తోంది. కాన్ఫరెన్స్ 'ప్రామాణిక అమలుల ద్వారా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ) ప్రగతి/మెషిన్ టు మెషిన్ (ఓ2ఓ) పర్యావరణ వ్యవస్థ వృద్ధి' అనే అంశంపై సదస్సు జరుగుతోంది.

ఆర్ అండ్ డి, విద్యాసంస్థలు, ప్రభుత్వం, పరిశ్రమలు, స్టార్టప్‌లు, గ్లోబల్ టెలికాం అసోసియేషన్‌లు మరియు స్టాండర్డ్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో విస్తరించి ఉన్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ) ప్రగతి/మెషిన్ టు మెషిన్ (ఓ2ఓ) పర్యావరణ వ్యవస్థ యొక్క ముఖ్య లబ్దిదారుల మధ్య విస్తృత సహకారం పుమ్మడి ప్రయోజనం అనే చట్రం ను రూపొందించడం ఈ సమావేశం లక్ష్యం. ఇది విభిన్న ప్రాంతాలలో విస్తృత–శ్రేణి అనువర్తనాల కోసం వినూత్నమైన, ప్రామాణికమైన మరియు బహుళ పక్షంలో పనిచేసే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ) ప్రగతి/మెషిన్ టు మెషిన్ (ఓ2ఓ) పరిష్కారాల వేగవంతమైన అభివృద్ధిని సులభతరం చేస్తుంది.

నూతన ఉపయోగ అవకాశాల కోసం కృత్రిమ మేధ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎనీ) ప్రగతి/మెషిన్ టు మెషిన్ (ఓ2ఓ) ఆధారిత స్వయం చలిత పరిష్కారాల వృద్ధిని వేగవంతం చేసిన 5జీ ఆవిర్భావంతో ప్రపంచం సాంకేతిక విప్లవం యొక్క కొత్త శకాన్ని చూస్తోంది. దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీలను నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిష్టాత్మక మిషన్ వెలుగులో కూడా ఈ సదస్సు మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

కాన్ఫరెన్స్ యొక్క సాంకేతిక సెషన్‌లు పాల్గొనేవారిని ప్రపంచవ్యాప్తంగా ఐ ఓ టీ / ఎం 2 ఎం అభ్యాసాలు బహుళ పక్షం పనిచేసే స్థిరమైన ఐ ఓ టీ పర్యావరణ వ్యవస్థ, ఐ ఓ టీ భద్రత మరియు ఇతర అంతర్లీన సవాళ్లు, 5జీ కోసం కృత్రిమ మేధ , ఐ ఓ టీ కోసం ప్రామాణీకరణ, స్మార్ట్ సిటీలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం కార్యక్రమాలతో సహా విభిన్న సమకాలీన ఇతివృత్తాలపై తీవ్రంగా ఆలోచించేలా చేస్తాయి. వ్యవసాయం గ్రామీణ అభివృద్ధి కోసం సి–డాట్ కామన్ సర్వీస్ ప్లాట్‌ఫారమ్ అనువర్తనాలపై భారతదేశం మరియు విదేశాల నుండి వచ్చిన గౌరవనీయమైన ఉపన్యాసకులు నిపుణులు అంతర్దృష్టితో కూడిన చర్చలు జరిపారు

భారత ప్రభుత్వ డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ చైర్మన్ మరియు సెక్రటరీ (టెలికాం) శ్రీ కె రాజారామన్ వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యోపన్యాసం చేస్తూ, పర్యావరణ వ్యవస్థలోని భాగస్వాములు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు అందరూ కలిసి సాంకేతిక ప్రమాణాల పరిణామానికి చురుకుగా పనిచేయాలని కోరారు. ఇది గ్రామీణ మరియు పట్టణ విస్తరణల యొక్క నిర్దిష్ట అవసరాలను తీర్చడం కోసం సాంకేతిక ఆవిష్కరణల ప్రయోజనాలను అందించని మరియు తక్కువ సేవలందించిన ప్రాంతాలకు కూడా ప్రగతి ని విస్తరింపజేస్తుంది.

డాక్టర్ మహేష్ శుక్లా, డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్, భారత ప్రభుత్వ సభ్యుడు (సర్వీసెస్), పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, స్మార్ట్ సిటీలు మరియు ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌తో సహా వివిధ అప్లికేషన్‌ల కోసం అనూహ్యమైన ఆవిష్కరణలకు దారితీసే ఐ ఓ టీ / ఎం 2 ఎం ను తీవ్రంగా మార్చగల 5జీ మరియు కృత్రిమ మేధ లో తాజా పురోగతి గురించి మాట్లాడారు.

శ్రీ సంజీవ్ అగర్వాల్, మెంబర్ (టెక్నాలజీ), డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్, భారత ప్రభుత్వం, తన ప్రసంగంలో, ప్రపంచవ్యాప్తంగా కేంద్రీకృత ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం ద్వారా సాధించగల భద్రత మరియు ఇంటర్‌ఆపరేబిలిటీపై దృష్టి సారించి స్థిరమైన ఐ ఓ టీ / ఎం 2 ఎం విస్తరణల యొక్క ముఖ్యమైన అంశాలను ప్రస్తవించారు.

పమేలా కుమార్, డీ జీ, టీ ఎస్ డీ ఎస్ ఐ భారతదేశంలో ఐ ఓ టీ / ఎం 2 ఎం పర్యావరణ వ్యవస్థ వృద్ధిలో టీ ఎస్ డీ ఎస్ ఐ పాత్ర గురించి మరియు ఐ ఓ టీ / ఎం 2 ఎం ప్రామాణీకరణల కోసం అందించిన సహకారాన్ని గురించి మాట్లాడారు ఐ ఓ టీ / ఎం 2 ఎం రంగంలో సహకార ఆర్ అండ్ డి, మరియు ప్రామాణీకరణలను ప్రోత్సహించడానికి సి–డాట్ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి సి–డాట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ ఉపాధ్యాయ్ పాల్గొనేవారికి వివరించారు. స్టార్టప్‌లు మరియు పరిశ్రమలు తమ ఐ ఓ టీ / ఎం 2 ఎం సొల్యూషన్‌ల అమలు కోసం సి–డాట్ కామన్ సర్వీస్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవాలని మరియు ఇటీవల ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఇన్నోవేషన్‌లో భాగం కావాలని ఆయన కోరారు.భారతదేశం మరియు విదేశాల నుండి ప్రభుత్వం, ఆర్ అండ్ డి, విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు స్టార్టప్‌ల నుండి వివిధ ప్రముఖులు, పరిశోధకులు మరియు అధికారులు సదస్సు ప్రారంభ సమావేశానికి హాజరయ్యారు.అనేక స్టార్టప్‌లు, అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌లు మరియు ఇండస్ట్రీ తమ వినూత్న ఐ ఓ టీ / ఎం 2 ఎం సొల్యూషన్‌లను ఈవెంట్‌లో ప్రదర్శిస్తున్నారు.

'జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం' జరుపుకున్న ఎన్‌టీపీసీ బొంగాయ్‌గావ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తగ్గించడంలో ఇంధనం పరిరక్షణ ఒక ముఖ్యమైన అంశం. పునరుత్పాదక శక్తితో పునరుత్పాదకేతర వనరుల స్థానాన్ని భర్తీ చేయడానికి ఇది సాయపడుతుంది. ఇంధన కొరతకు తక్కువ ఖర్చుతో చూపే పరిష్కారం ఇంధన పరిరక్షణ. దీంతోపాటు, ఇంధన ఉత్పత్తిని పెంచడాన్ని నిరోధించే పర్యావరణహిత ఎంపిక కూడా. 'జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం' లో భాగంగా బొంగాయ్‌గావ్ టౌన్‌షిప్‌లోని ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, చిన్నారులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, నినాదాలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఇంధనం ప్రాముఖ్యత గురించి, ఇంధనాన్ని పొదుపుగా ఉపయోగించడం ద్వారా దానిని ఆదా చేయవలసిన అవసరం గురించి అవగాహన పెంచడానికి మన దేశంలో ఏటా డిసెంబర్ 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతారు.

ఈ సందర్భంగా, ఇంధన పరిరక్షణ కోసం ఎన్‌టీపీసీ బొంగాయ్‌గావ్ సీజీఎం శ్రీ కరుణాకర్ దాస్ ప్రతిజ్ఞ చేశారు. జీఎం (ఓడఎం) శ్రీ ఉమేష్ సింగ్, జీఎం (ఎఫ్ఎం) శ్రీ ఎస్‌కే ఝా, జీఎం (నిర్వహణ) శ్రీ ఇందూరి ఎస్ రెడ్డి, జీఎం (ప్రాజెక్ట్) శ్రీ అరుణాభ్సిన్ దాస్, ఏజీఎం (ఈఈఎంజీ) శ్రీ సుసోవన్ దాస్, ఈఈఎంజీ విభాగం సీనియర్ అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజువారీ జీవితంలో ఇంధనాన్ని తెలివిగా ఎలా వాడాలో, వృథాను ఎలా నివారించాలో, ఆరోగ్యకరమైన పర్యావరణం ఉ సుస్థిరమైన భవిష్యత్తు కోసం ఇంధనాన్ని ఆదా చేయడం ఎంత ముఖ్యమో శ్రీ దాస్ వివరించారు.

గిరిజన శక్తి చైర్మన్‌గా కట్టా మోహన్

–ఖమ్మం జిల్లావాసికి దక్కిన గౌరవం

ఖమ్మం, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామవాసి, గిరిజన హక్కుల సాధనకై నిర్విరామ పోరాటం చేస్తున్నటువంటి యువ నాయకులు కట్టా మోహన్ ను గిరిజన శక్తి చైర్మన్ గా హైదరాబాద్ లో గిరిజన శక్తి కేంద్ర కార్యాలయంలో జరిగినటువంటి కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యల పరిష్కారానికి ఎనలేని పోరాటం చేస్తున్న నా సేవలను గుర్తించి గిరిజన శక్తి చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డా. వెంకటేష్ చౌహాన్ కి, రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ కి, ఉపాధ్యక్షులు గుగులోతు రామారావు నాయక్ కి, రాజారాం కి మరియు కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన శక్తి చైర్మన్ కట్టా మోహన్ మాట్లాడుతూ గిరిజన ముఖ్య సమస్యలు అయినటువంటి 10 శాతం రిజర్వేషన్ పెంపు, పోడు భూముల సమస్య, గిరిజన యూనివర్సిటీ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఇతర గిరిజన, అదివాసీ, బంజారా కుల మరియు విధ్యార్థి సంఘాలను కలుపుకొని గిరిజన జాతి ఉన్నతి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించి కేంద్ర ఆమోదం కోసం పంపినప్పటికీ కేంద్రం జాప్యం వహిస్తున్నదని, పార్లమెంట్ లో కేంద్ర గిరిజన మంత్రి మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ విషయంపై సుప్రీంకోర్టులో అనేక కేసులు ఉన్నాయని నిర్లక్ష్య ధోరణిలో మాట్లాడి గిరిజనులను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. అలాగే తెలంగాణ గిరిజనుల హక్కు అయినటువంటి గిరిజన యూనివర్సిటీ విషయంలోనూ మోసం చేస్తుందని విమర్శించారు. ఇటువంటి గిరిజన వ్యతిరేక వైఖరిని కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని లేకపోతే గిరిజన లోకం తగిన బుద్ధి చెబుతుందని పునరుద్ఘాటించారు.

టిబి వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తిస్తే, సరైన చికిత్సతో నిర్మూలించవచ్చు - సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్

సంగారెడ్డి, డిసెంబర్ 16 (నేటి నిజం ప్రతినిధి): టిబి వ్యాధి లక్షణాలు సకాలంలో గుర్తిస్తే,సరైన చికిత్స తో నిర్మూలించ వచ్చని టీవీ యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం బ్రేకింగ్ ది బరియర్స్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు లో గల వరుణ్ బెవరేజస్ కంపెనీలో సిబ్బందికి టిబి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తులై ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా టిబి కంట్రోల్ విభాగం అధ్వర్యంలో జిల్లా లో గల కంపెనీలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టీబి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్సల విషయమై అవగాహన కల్పించారు.

టీబీ వ్యాధి పై సరి అయిన అవగాహన లేక, అపోహలతో, ఎవరికీ తెలియకూడదన్న ఆలోచనలతో వ్యాధిని దాచిపెట్టరాదని సూచించారు. డాక్టర్ల సలహా మేరకు మందులు వాడినట్లైతే త్వరితగతిన వ్యాధి నుండి స్వస్థత పొందుతారని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.

కంపెనీ ఉద్యోగులకు టి బి ఏ విధంగా వస్తుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సకు ఎవరిని సంప్రదించాలి అన్న విషయాలపై వివరించారు.

బ్రేకింగ్ ది బరియర్స్ ప్రతినిధి నరసింహులు మాట్లాడుతూ టీబీ విముక్తి భారత్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ వంతు బాధ్యతగా టి బి విషయమై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్రేకింగ్ ది బరియర్స్ ప్రాజెక్ట్ ప్రతినిధులు పరస పురుషోత్తం, డాక్టర్ కార్తికేయన్, శ్రావణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య కోటా ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

వరంగల్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: యాజమాన్య కోటా ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం మరోసారి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కలిపిస్తూ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ప్రకటన విడుదల చేసింది. యాజమాన్య కోటా ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లకు ఇప్పటికే మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయింది. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు యూనివర్సిటీ, ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఖాళీ సీట్లకు ఇప్పటికే ఉన్న ప్రవేశాల జీవోను సడలిస్తూ ఈ ఒక్క ఏడాది రిజిస్ట్రేషన్‌కు మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం నేడు రిజిస్ట్రేషన్‌కు ప్రకటన విడుదల చేసింది.అభ్యర్థులు నేరుగా ఈ నెల 17 వ తేదీన కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని హెల్ప్ లైన్ సెంటర్‌లో ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావలసి ఉంటుంది. నిబంధనలు పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.knruhs.telangana.gov.in లో చూడవచ్చని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

లిక్కర్ బ్యాన్ ఉంది..కల్తీ మద్యం సేవిస్తే, ప్రాణాలు కోల్పోతారు

– బీహార్ సీఎం నితీశ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

పాట్నా డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్‌లో కల్తీ మద్యం తాగిన కేసులో మృతులపై సీఎం నితీశ్ కుమార్ స్పందించారు. కల్తీ మద్యం సేవిస్తే, ప్రాణాలు కోల్పోతారని ఆయన అన్నారు. చాప్రా విషాదంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మద్య నిషేధం లేని రోజుల్లో కూడా ఇక్కడ కల్తీ మద్యం తాగి జనం చనిపోయినట్లు సీఎం తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇక్కడ లిక్కర్ బ్యాన్ ఉందని, కల్తీ మద్యాన్ని అమ్ముతారని, దాని వల్ల ప్రజలు చనిపోతారని, మద్యం మంచిది కాదని, ఎవరూ తాగకూడదని సీఎం నితీశ్ అన్నారు.

కల్తీ మద్యం తాగి మృతిచెందిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని గతంలో కొందరు డిమాండ్ చేశారని, ఎవరైనా మద్యం సేవిస్తే ప్రాణాలు కోల్పోవడం తప్పదని, మన కళ్ల ముందే ఇవన్నీ కనిపిస్తున్నాయని, ఇలాంటి ఘటనలు విషాదాన్ని మిగిల్చుతాయని, ఆ ప్రాంతాలను విజిట్ చేసి, వారికి కల్తీ మద్యం గురించి వివరించాలని సీఎం నితీశ్ తెలిపారు. పేదలను అరెస్టు చేయవద్దు అని అధికారుల్ని ఆదేశించానని, కానీ లిక్కర్‌ను తయారు చేసేవాళ్లను, ఆ వ్యాపారాన్ని నిర్వహించేవాళ్లను పట్టుకోవాలని ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు.మద్య నిషేధం వల్ల చాలా మంది ప్రజలు బెనిఫిట్ పొందారని, ఎంతో మంది మద్యాన్ని త్యజించారని, ఇది మంచి పరిణామం అని, అనేక మంది మద్య నిషేధ నిర్ణయాన్ని స్వాగతించారని, కానీ కొందరు ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంటారని, అలాంటి వాళ్లను పట్టుకోమని అధికారులకు ఆదేశించినట్లు సీఎం నితీశ్ తెలిపారు. బీహార్‌లో కల్తీ మద్యం తాగిన కేసులో మృతిచెందిన వారి సంఖ్య 39కి చేరుకున్నది. శరన్ జిల్లాలోని చాప్రా ప్రాంతంలో జరిగిన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది.

5–జి అటవీ సంస్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:అడవుల పరిరక్షణ, పెంపు, జీవనోపాధి కోసం అటవీ మంత్రిత్వశాఖ అనేక సంస్కరణలు/వొరవలు తీసుకుంది. అవి ఇలా ఉన్నాయి:

కలప ఆధారిత పరిశ్రమలు (ఏర్పాటు, నియంత్రణ) మార్గదర్శకాలు, 2016 ను, 2017 సెప్టెంబర్ 11 నాటి సవరణలను మంత్రిత్వశాఖ విడుదల చేసింది. దీని ద్వారా కలప ఆధారిత పరిశ్రమల నియంత్రణ ప్రక్రియను వికేంద్రీకరించటం తద్వారా దేశంలో ఈ రంగాన్ని అభివృద్ధి చేయటం సాధ్యమవుతుంది.

ఆటవీయేతర ప్రాంతాలలో వెదురు సాగును ప్రోత్సహించటం ద్వారా అడవుల వెలుపల పచ్చదనం పెంచటంతోబాటు రైతుల ఆదాయమార్గ

నేషనల్ కెరీర్ సర్వీస్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఉద్యోగాల శోధన, ఉద్యోగ కౌన్సెలింగ్, వృత్తిపరమైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి కోర్సుల మీద సమాచారం వంటి అనేక రకాల ఉపాధి సంబంధిత సేవలను డిజిటల్ వేదిక ళిలిలిలి.నిఇబ.ణనీల.తినిరి ద్వారా అందించడానికి నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఉద్యోగార్థులు, సంస్థల యజమానులను ఎన్‌సీఎస్ పోర్టల్ ఒకే వేదికపైకి తీసుకొస్తుంది.

20 రాష్ట్రాలు/యూటీల రాష్ట్ర ఉపాధి పోర్టళ్లతో ఎన్‌సీఎస్ పోర్టల్ అనుసంధానం పూర్తయింది. ఉద్యోగార్థులను గుర్తించడానికి 7 రాష్ట్రాలు/యూటీలు ఎన్‌సీఎస్ పోర్టల్‌ను నేరుగా ఉపయోగిస్తున్నాయి. రూపకల్పన/నవీకరణ వంటి వివిధ కారణాల వల్ల తొమ్మిది రాష్ట్రాలు/యూటీల్లో రాష్ట్ర పోర్టళ్ల అనుసంధానం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ఆగి ఉంది.

ఉద్యోగార్థులు ఇచ్చిన వివరాల ప్రకారం, 11 డిసెంబర్ 2022 వరకు ఎన్‌సీఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న మొత్తం 2.76 కోట్ల మంది ఉద్యోగార్థుల్లో 15-29 సంవత్సరాల మధ్య వయస్సు గల గ్రామీణ యువత 1.15 కోట్ల మంది (42%) ఉన్నారు.

కేంద్ర కార్మిక డ ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలి ఇవాళ లిఖితపూర్వక సమాధానంగా ఈ సమాచారాన్ని రాజ్యసభకు తెలిపారు.

1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం ఎస్‌జెవిఎన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌తో రూ. 4,445 కోట్ల రుణ ఒప్పందంపై సంతకాలు చేసిన ఐఆర్ ఇడిఎ

నాడు పోస్టు చేయడమైనది: 15 ఆఇఅ 2022 4:00ఖఓ ఎఎ ఖఎః ఊఎటవతీజీఎజీట

రాజస్థాన్ బికనీర్‌లో 1,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం ఎస్‌జెవిఎన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌తో రూ. 4,444.71 కోట్ల చారిత్రక రుణ ఒప్పందంపై ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (ఐఆర్ఇడిఎ) సంతకాలు చేసింది.

ఐఆర్ఇడిఎ నిధులతో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్టు బికనీర్ -2 (బికనీర్ సమీపంలో) 400/200 కెవి సబ్‌స్టేషన్ లను అనుసంధానం చేస్తుంది. విజిఎఫ్ మద్దతుపై ఆధారపడి పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ పివి పవర్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం సిపిఎస్‌యు ఫేజ్-2, (ట్రాంచ్ 3) పథకం కింద ఐఆర్ ఇడిఎ విడుదల చేసిన టెండర్ ద్వారా ఎస్‌జెవిఎన్ ఈ ప్రాజెక్టును కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు కోసం ఎస్‌జిఇఎల్‌కు అత్యధిక రుణ మొత్తాన్ని ఐఆర్ఇడిఎ మంజూరు చేయడం మాకు హర్షదాయకం అని ఐఆర్ఇడిఎ సిఎండి అన్నారు. 2030 నాటికి శిలాజేతర ఇంధనాల వాటా 50%గా ఉండాలని భారత ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యానికి ఇటువంటి సహకారం ద్వారా మేము మద్దతునందించగలుగు తున్నాము. అంతేకాకుండా, ఈ భాగస్వామ్యం హరిత పెట్టుబడుదారలను ఆకర్సించడమే కాక ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలను కలిగిస్తుంది.

ఐఆర్ఇడిఎ సిఎండి శ్రీ ప్రదీప్ కుమార్ దాస్ , ఎస్‌జెవిఎన్ సిఎండి శ్రీ నందలాల్ శర్మల సమక్షంలో డిజిఎం (ఐఆర్ఇడిఎ) శ్రీ ప్రదీప్త కుమార్ రాయ్, సిఇఒ (ఎస్‌జిఇఎల్) శ్రీ ఎస్.ఎల్. శర్మ ఐఆర్ఇడిఎ కార్పొరేట్ కార్యాలయంలో ఈ రుణ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఇడిఎ (సాంకేతిక) డైరెక్టర్ శ్రీ చింతన్ షా, ఎస్‌జెవిఎన్ (ఫైనాన్స్) డైరెక్టర్ శ్రీ ఎ.కె. సింగ్, సిఎఫ్ఒ డాక్టర్ ఆర్.సి. శర్మ, ఐఆర్ఇడిఎ జిఎం (టిఎస్) శ్రీమతి దేబజనీ భాటియా, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఒకే రాజధాని కోసం ఢిల్లీకి వెళ్లిన అమరావతి రైతులు.. రేపు జంతర్ మంతర్ వద్ద నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఢిల్లీకి పయనమయ్యారు రాజధాని అమరావతి రైతులు. విజయవాడ నుంచి ప్రత్యేక రైలులో 1500 మంది అన్నదాతలు బయల్దేరారు. మూడు రోజుల పాటు దేశ రాజధానిలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్న రైతులు.. అమరావతి ఉద్యమానికి జాతీయస్థాయిలో మద్దతు కూడగట్టేలా ప్రణాళికలు రూపొందించారు.

రాజధాని అమరావతి విషయంలో వైసీపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. వెయ్యి రోజులుగా పోరాటం చేస్తున్న రైతులు తమ గళాన్ని ఢిల్లీలో గట్టిగా వినిపించనున్నారు. రాజధాని గ్రామాల్లో ఇప్పటికే రిలే దీక్షలు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర అమరావతి నుంచి అరసవల్లి వరకు మహాపాదయాత్ర వంటి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నించారు.

ఈ పరంపరలో రాజధాని రైతులు.. ఇప్పుడు జాతీయస్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయల్దేరారు.

సీఎం జగన్.. మూడు రాజధానుల ప్రకటన చేసి డిసెంబర్ 17వ తేదీకి మూడేళ్లు పూర్తవుతున్న తరుణంలో.. అమరావతి రైతులు ఈ యాత్ర చేపట్టారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. అన్ని పార్టీల ఎంపీలు జాతీయ పార్టీల అధినేతలను కలిసి అమరావతి ఆవశ్యకతతో పాటు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించనున్నారు. అమరావతి రైతులు చేపట్టి ఈ దేశ రాజధాని యాత్రకు వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా రైతు సంఘాలు మద్దతు ప్రకటించడం గమనార్హం. 17వ తేదీ ఉదయం జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టనున్నారు. 18న జాతీయ పార్టీల అధినేతలు ఎంపీలను కలిసి రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరించనున్నారు. మరి ఏం జరగనుందో చూడాలి.

తెలంగాణ రచయితల సంఘం

ఆహ్వానం

24.12.2022 శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం మొదటి అంతస్తు హాలు, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు.

తెలుగుభాష - ఆధిపత్యాలు

సదస్సు

ఆహ్వానం : కందుకూరి శ్రీరాములు
తెరసం జంట నగరాల శాఖాధ్యక్షులు

అధ్యక్షత : డా. నాళేశ్వరం శంకరం
తెరసం రాష్ట్ర అధ్యక్షులు

ప్రస్తావన : డా. వి. శంకర్
తెరసం రాష్ట్రప్రధాన కార్యదర్శి

ప్రసంగాలు :

1. తెలుగుభాష-సాహిత్య ప్రభావం
ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
ప్రముఖ సాహిత్య విమర్శకులు
2. తెలుగు-వివిధ భాషలు-ఆధిపత్యాలు
డా. నలిమెల భాస్కర్
ప్రముఖ భాషావేత్త
3. తెలుగుభాష-ప్రసార మాధ్యమాలు-ప్రభావాలు
డా. కె. శ్రీనివాస్
సంపాదకులు, ఆంధ్రజ్యోతి
4. భాషాధిపత్యాలు-ఉద్యమాలు-తెలుగు
డా. నందిని సిధారెడ్డి
ప్రముఖ కవి

మీరు తప్పక రావాలని మనవి.

--- తెలంగాణ రచయితల సంఘం

సహజ ప్రపంచాన్ని పునరుద్ధరించడానికి మొదటి 10 ప్రపంచ పునరుద్ధరణ ఫ్లాగ్ షిప్‌లలో ఒకటిగా నమామి గంగే చొరవను గుర్తించిన ఐక్యరాజ్యసమితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:భారతదేశ పవిత్ర గంగా నదిని పునరుజ్జీవింపజేయడానికి చేపట్టిన నమామి గంగే చొరవను సహజ ప్రపంచాన్ని పునరుద్ధరించడానికి ప్రపంచ పునరుద్ధరణ ఫ్లాగ్ షిప్ లలో ఒకటిగా ఐక్యరాజ్యసమితి (యుఎన్) గుర్తించింది.

ప్రపంచ పునరుద్ధరణ దినోత్సవం సందర్భంగా 2022 డిసెంబర్ 14 న కెనడాలోని మాంట్రియల్ లో జీవవైవిధ్యంపై కన్వెన్షన్ (సిబిడి) కు 15 వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సిఓపి 15) లో జరిగిన కార్యక్రమంలో నమామి గంగే డైరెక్టర్ జనరల్ శ్రీ జి అశోక్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల నుండి 150 కి పైగా అటువంటి కార్యక్రమాల నుండి నమామి గంగే ఎంపిక అయింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఇపి), యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) సమన్వయంతో ఐక్యరాజ్యసమితి దశాబ్దపు పర్యావరణ పునరుద్ధరణ అనే ప్రపంచ ఉద్యమం కింద వీటిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం భూగోళం అంతటా సహజ ప్రదేశాల క్షీణతను నివారించడానికి , తిప్పికొట్టడానికి రూపొందించబడింది.

నమామి గంగే డైరెక్టర్ జనరల్ శ్రీ జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ, "నమామి గంగేను ప్రపంచంలోని టాప్ -10 పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కార్యక్రమాలలో ఒకటిగా గుర్తించడం నదీ పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కోసం భారత ప్రభుత్వ నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా చేస్తున్న సమిష్టి ప్రయత్నాలకు నిదర్శనం. మన ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ఇతర జోక్యాలకు రోడ్ మ్యాప్ ను అందిస్తాయని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

ఈ సందర్భంగా కెనడా లోని మాంట్రియల్ లో యుఎన్ డికేడ్ ఆన్ ఎకోసిస్టమ్ రిస్టోరేషన్ యూత్ టాస్క్ ఫోర్స్ నిర్వ హించిన ఒక సమావేశంలో కూడా శ్రీ కుమార్ పాల్గొన్నారు. భారత దేశ ప్రజలు,

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరుపున నమామి గంగేను మొదటి 10 పునరుద్ధరణ కార్యక్రమాల్లో ఎంపిక చేయడం ద్వారా భారతదేశానికి గౌరవం ఇచ్చినందుకు వరల్డ్ రిస్టోరేషన్ ఫోరం, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్ఇపి), ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ కు శ్రీ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. 'జీ20 దేశాల అధ్యక్ష పదవి భారత్ కు చాలా సరైన సమయంలో వచ్చింది. వసుధైక కుటుంబ నిజమైన స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు 'ఒకే భూమి ఒకే కుటుంబం ఒక భవిష్యత్తు' అనే నిబద్ధతను అధ్యక్ష పదవిని చేపట్టినప్పుడు మన ప్రధాని పునరుద్ఘాటించారు" అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గంగానదిని పునరుజ్జీవింప చేయాల్సిన అవసరాన్ని గుర్తించి 2014 లో నమామి గంగే కార్యక్రమాన్ని ప్రారంభించారని, నదిని పరిశుభ్రంగా ఉంచడానికి ఐదు బిలియన్ డాలర్లకు పైగా వ్యయానికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. "భారతదేశ జనాభాలో 40% మంది, 2500 జాతుల వృక్ష ,జంతుజాలం, 8.61 బిలియన్ చదరపు కిలోమీటర్ల పరీవాహక ప్రాంతం ఉన్నందున గంగా నది భారతదేశానికి చాలా ముఖ్యమైనది. ఆధ్యాత్మిక కోణంలో కూడా గంగా నది చాలా ముఖ్యమైనది' అని ఆయన పేర్కొన్నారు. "ఇది మన సంప్రదాయం, నాగరికతతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ఇంకా ఇది భారతదేశ ప్రజల విశ్వాసం, మనోభావాలు ,సామూహిక చైతన్యానికి చిహ్నం" అన్నారు.

ఎన్ ఎం సి జి సమగ్ర , బహుళ రంగాల విధానాన్ని అవలంబించిందని, ఇది నదీ జీవావరణ శాస్త్రం , దాని ఆరోగ్య సమగ్ర పరిరక్షణ కోసం వినూత్న నమూనాలను ప్రవేశపెట్టిందని శ్రీ కుమార్ చెప్పారు. శుద్ధి చేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు గంగానదిలోకి వెళ్లకుండా చూసేందుకు ప్రాజెక్టులు రూపొందించబడ్డాయి. రోజుకు 5000 మిలియన్ లీటర్లకు పైగా శుద్ధి చేయగల సామర్థ్యం కలిగిన 176 ఎస్టిపిలను నిర్మిస్తున్నారు. మిషన్ సంఘటిత ప్రయత్నాలు గంగా బేసిన్ లో మురుగునీటి, పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాయి; నదీజల నాణ్యత ,జీవవైవిధ్యంలో మెరుగుదల, డాల్ఫిన్లు ,దాని చిన్న పిల్లలు, తాబేళ్లు, ఒట్టర్స్, ఘరియల్స్, హిల్సా వంటి చేపల జనాభా పెరగడం ద్వారా వ్యక్తమవుతుంది; ఇంకా 30,000 హెక్టార్లకు పైగా అడవులను నాటారు" అని ఆయన అన్నారు.

సామాజిక ఆర్థిక- నదీ ప్రాంత ప్రజల అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి ఆర్థ్ గంగా నమామి గంగేలో అంతర్భాగం అని, ,ఇది మిషన్ ను జన ఆందోళన్ లేదా ప్రజా ఉద్యమంగా మార్చిందని ఎన్ఎంసిజి డిజి అన్నారు. హెచ్ ఎ ఎం, వన్ సిటీ వన్ ఆపరేటర్ వంటి అనేక వినూత్న ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ విధానాలు విజయవంతంగా అభివృద్ధి చెందడంతో, దేశంలోనీ, ప్రపంచంలోని ఇతర నదులను శుభ్రం చేయడానికిఎన్ఎంసిజి రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తోంది.

నమామి గంగే కార్యక్రమం మన అగ్ర రాజకీయ కార్యనిర్వాహకుల పూర్తి నిబద్ధతతో నడుస్తోందని, ఇంత పెద్ద ఎత్తున పర్యావరణ పునరుద్ధరణ కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఇది అవసరమని డిజి నొక్కిచెప్పారు. నమామి గంగే కార్యక్రమం పట్ల అచంచలమైన నిబద్ధత ఎంతగా ఉందంటే, దీనిని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్న జాతీయ గంగా మండలి నిశితంగా పర్యవేక్షిస్తోందని , మరోవైపు కేంద్ర జల్ శక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ క్రమం తప్పకుండా సమీక్షి స్తున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి అందుకున్న బహుమతుల వార్షిక బహిరంగ వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని గంగా నదిని శుభ్ర పరిచే ప్రభుత్వ ప్రయత్నంలో ప్రజల విరాళాలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్లీన్ గంగా నిధికి ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం కోసం యువతతో అనుసంధానం ప్రాముఖ్యత గురించి ఆయన మాట్లాడుతూ, భారతదేశం అత్యధిక యువ జనాభా కలిగిన యువ దేశం అని, వ్యర్థ నీటి నిర్వహణ సమస్యను పరిష్కరించేలా చూడటానికి యువత , మహిళలను భాగస్వాములను చేయాలని అన్నారు. భారత దేశం లోని యువత , మహిళలకు నీటి భద్రతసమస్యల గురించి తెలుసని, నీటిని గౌరవించాలని వారికి బోధిస్తున్నారని ఆయన అన్నారు. "యువత నీటిని గౌరవించేలా చేయగలిగితే, అది మన నీటి వనరుల దుర్వినియోగం, లోపభూయిష్టమైననిర్వహణను సులభంగా అరికడుతుంది." అన్నారు.

సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థలో భాగంగా నీటి రీసైక్లింగ్ చాలా కఠినంగా ముందుకు సాగుతోందని, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి, స్ప్రింగ్ షెడ్లు మొదలైన వాటిని రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

"గంగా ప్రహరీలు, గంగా దూత్స్, గంగా క్వెస్ట్ వంటి శిక్షణ పొందిన స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా యువత వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నారు.వారు గంగా నది జీవవైవిధ్యాన్ని రక్షించడంలో మనతో కలిసి ఉన్నారు. గంగా బేసిన్ లో ఈ వాలంటీర్లు దాల్ఫిన్లను రక్షించడం ఒక విశేషం, దీని ఫలితంగా నదిలో జల జాతులు ఎక్కువగా కనిపిస్తాయి" అని ఆయన అన్నారు.

యువ తరాన్ని ఆకర్షించడానికి ర్యాఫ్టింగ్ యాత్ర, సైకిలాథాన్లు, హ్యాకథాన్లు, 'యువ మనస్సులను పునరుజ్జీవింపజేయడం: నదులను పునరుజ్జీవింపజేయడం' అనే అంశంపై వెబినార్ వంటి వివిధ కార్యకలాపాలు చేపట్టామని, నమామి గంగే కింద ప్రజలను ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయాల్సిన ఆవశ్యకత గురించి తెలుసు కుంటున్నామని శ్రీ కుమార్ తెలిపారు.

నమామి గంగే మనకు ఒక ప్రేరణ మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణ , పునరుద్ధరణ కోసం నేటి , తరువాతి తరం యువత కోసం మెరుగైన ప్రపంచాన్ని అందించే మన ప్రయత్నంలో గంగా మాతకు వినయపూర్వక సమర్పణ అని ఆయన ముగించారు.

యుఎన్ఇపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఇంగర్ అండర్సన్ మాట్లాడుతూ, "నమామి గంగే భారతదేశంలో మిలియన్ల మంది ప్రజలకు జీవనాడి అయిన గంగానదిని పునరుజ్జీవింపజేయడానికి ఒక ప్రతిష్టాత్మక ప్రయత్నం. ప్రకృతితో మన దోపిడీ సంబంధాన్ని మార్చడం చాలా క్లిష్టమైన సమయంలో, ఈ పునరుద్ధరణ సానుకూల ప్రభావాలను తక్కువగా అంచనా వేయలేము" అనిఅన్నారు.

ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) డైరెక్టర్ జనరల్ క్యూ డోంగ్యు మాట్లాడుతూ, "పర్యావరణ పునరుద్ధరణపై ఐక్యరాజ్యసమితి దశాబ్దానికి సహ-సారథిగా యుఎన్ఇపితో కలిసి ఎఫ్ఏఓ, 2022 ప్రపంచ పునరుద్ధరణ ఫ్లాగ్ షిప్ గా 10 అత్యంత ప్రతిష్టాత్మకమైన, దూరదృష్టి గల ,ఆశాజనక పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవార్డులు ప్రదానం చేయడం సంతోషంగా ఉంది. ఈ ఫ్లాగ్ షిప్ ల ప్రేరణతో, మెరుగైన ఉత్పత్తి, మెరుగైన పోషకాహారం, మంచి వాతావరణం ,అందరికీ మెరుగైన జీవితం కోసం మన పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడం నేర్చుకోవచ్చు"అన్నారు.

యుఎన్ బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ కోసం కెనడాలోని మాంట్రియల్ లో సమావేశమైన ప్రపంచవ్యాప్తంగా నాయకులు ఈ ప్రకటన చేశారు, అక్కడ ప్రభుత్వాలు రాబోయే దశాబ్దంలో ప్రకృతి కోసం కొత్త లక్ష్యాలకు అంగీకరించాయి.

నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి) గతంలో గ్లోబల్ వాటర్ ఇంటెలిజెన్స్ 3 ద్వారా 2019 గ్లోబల్ వాటర్ అవార్డు లలో "పబ్లిక్ వాటర్ ఏజెన్సీ ఆఫ్ ది ఇయర్" ను గెలుచుకుంది.

నేషనల్ జియోగ్రాఫిక్ ఇండియాతో కలిసి నిర్మించిన 'గంగా: రివర్ ఫ్రమ్ ది స్కైస్' డాక్యుమెంటరీ ఆసియా అకాడమీ క్రియేటివ్ అవార్డ్స్, 2022 లో ఉత్తమ డాక్యుమెంటరీ, ఉత్తమ కరెంట్ అఫైర్స్, బెస్ట్ నేచురల్ హిస్టరీ లేదా వైల్డ్ లైఫ్ ప్రోగ్రామ్ అనే మూడు విభాగాల కింద అవార్డులను అందుకుంది.

అత్యాచార బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోక్సో చట్టం1023 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కేంద్ర చట్ట, న్యాయశాఖల మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టులు/కొత్త ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ (ఎఫ్టీసీ) ఏర్పాటు పనితీరుతో పాటు పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య వివరాలు తెలియజేసారు. దేశంలోని గత మూడు సంవత్సరాలు ప్రస్తుత సంవత్సరంలో, రాష్ట్రాల వారీగా, హైకోర్టులు అందించిన సమాచారం ప్రకారం, అనుబంధంలో ఇవ్వబడింది. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ని ఏర్పాటు చేయడం నిధుల కేటాయింపు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటుంది, వారు ఆయా హైకోర్టులతో సంప్రదించి వారి అవసరాలు వనరుల ప్రకారం అటువంటి కోర్టులను ఏర్పాటు చేస్తారు. 14వ ఆర్థిక సంఘం (ఎఫ్‌సి) 2015-?2020 మధ్యకాలంలో మొత్తం 1800 ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది, నిర్దిష్ట హేయమైన కేసులు, మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్‌లు, వికలాంగులు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన వ్యక్తులు ఆస్తులకు సంబంధించిన సివిల్ కేసులు. సంబంధిత కేసులు 5 సంవత్సరాలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రయోజనం కోసం పన్ను పంపిణీ (32శాతం నుండి 42శాతం) ద్వారా అందుబాటులో ఉన్న మెరుగైన ఆర్థిక స్థలాన్ని ఉపయోగించుకోవాలని ఎఫ్సి రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. 2015?-16 ఆర్థిక సంవత్సరం నుంచి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇంకా, క్రిమినల్ లా (నవరణ) చట్టం, 2018కి అనుగుణంగా, అత్యాచారం బాధితులకు సత్వర న్యాయం అందించడానికి న్యాయ శాఖ 1023 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల (కేంద్ర ప్రాయోజిత పథకం) ఏర్పాటు కోసం అక్టోబర్, 2019 నుండి కేంద్ర ప్రాయోజిత పథకాన్ని పోక్సో చట్టం ప్రకారం అమలు చేస్తోంది. ప్రారంభంలో 1 సంవత్సరం పాటు ఉన్న కేంద్ర ప్రాయోజిత పథకం పథకం, మొత్తం రూ.1572.86 కోట్లతో మార్చి 31,2023 వరకు కొనసాగించబడింది. రూ.971.70 కోట్లతో నిర్భయ ఫండ్ కింద నిధులు కేంద్ర వాటాగా. 31/10/2022 నాటికి, 733 కేంద్ర ప్రాయోజిత పథకాలు 28 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పనిచేస్తున్నాయి.

2013 నుండి నేషనల్ మిషన్ ఫర్ జస్టిస్ డెలివరీ అండ్ లీగల్ రిఫార్మ్స్ కింద న్యాయ శాఖ ద్వారా న్యాయపరమైన సంస్కరణలపై యాక్షన్ రీసెర్చ్ స్టడీస్ కోసం ఒక ప్రణాళిక పథకం అమలు చేయబడుతోంది. , సెమినార్లు / సమావేశాలు / వర్క్‌షాప్‌లను నిర్వహించడం, పరిశోధన పర్యవేక్షణ కార్యకలాపాల కోసం సామర్థ్యాన్ని పెంపొందించడం, నివేదిక/మెటీరియల్ ప్రచురణ, జస్టిస్ డెలివరీ, చట్టపరమైన పరిశోధన న్యాయ సంస్కరణల రంగాలలో వినూత్న కార్యక్రమాలు / కార్యకలాపాలను ప్రోత్సహించడం. ఈ పథకం కింద, "భారతదేశంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల పనితీరు మూల్యాంకనం'' అనే అంశంపై నేషనల్ లా యూనివర్శిటీ, ఢిల్లీ ద్వారా ఒక అధ్యయనం నిర్వహించబడింది. అధ్యయనం ఫలితాల ప్రకారం, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ల స్థాపనకు ప్రత్యేక మౌలిక నదుపాయాలు లేవు. ప్రత్యేక పరిపాలన, సిబ్బంది ప్రత్యేక కేడర్ లేదా ప్రక్రియ సడలింపు. అందువల్ల, వారి పని సాధారణ న్యాయస్థానాలకు భిన్నంగా ఉండదు. సాధారణ న్యాయస్థానాల మాదిరిగానే నిర్మాణపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటాయి. తగిన మద్దతు లేకపోవడం వల్ల ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లపై భారం పడుతోంది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు హైకోర్టుల దృష్టికి తీసుకురాబడిన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి క్రింది సిఫార్సులు.

ప్రధాన మంత్రి కౌశల్ కో కామ్ కార్యక్రమం (పీఎంకేకేకే) పేరును ప్రధాన మంత్రి విరాసత్ కా సంవర్ధన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:లోక్‌సభ లో అడిగిన ఒక ప్రశ్నకు ఇవాళ లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ, ప్రధాన మంత్రి కౌశల్ కో కామ్ కార్యక్రమం (పీఎంకేకేకే) పేరును ప్రధాన మంత్రి విరాసత్ కా సంవర్ధన్ (పీఎం వికాస్) పథకంగా పేరు మార్చడం జరిగిందని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం సమయానికి ఈ పథకాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది.నైపుణ్యాభివృద్ధి, విద్య, మహిళా నాయకత్వం, వ్యవస్థాపకత వంటి అంశాల ద్వారా మైనారిటీల జీవనోపాధిని మెరుగుపరచడం, ముఖ్యంగా చేతివృత్తి కళాకారుల వృత్తులను వృద్ధి చేయడం పీఎం వికాస్ లక్ష్యం. లబ్ధిదారుల ఆదాయాలను పెంచడం, రుణాలు డ మార్కెట్ అనుసంధానాన్ని సులభతరం చేయడం ద్వారా చేతివృత్తి కళాకారులకు మద్దతు అందించడం వంటి పథకం అంతిమ లక్ష్యంలో ఈ అంశాలన్నీ సంపూర్ణంగా నెరవేరతాయి.

వీడిన జంట హత్యల కేసు మిస్టరీ- భార్యలను హతమార్చిన భర్తలు..

అమరావతి డిసెంబర్ 16: ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామ పరిధిలో జరిగిన మహిళల జంట హత్య కేసు వీడింది. ఈ కేసులో హత్యకు గురైన మహిళల భర్తలతో పాటు, మామను అరెస్టు చేశారు. కర్నూలు అడిషనల్ ఎస్పీతో పాటు కేసు విచారించిన దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెల్లడించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన కురువ తాండ్రపాడు పెద్ద గోవర్ధనకు ఇద్దరు కుమారులు. ఊరిలో పెద్ద కుమారుడు రామ గోవిందు ఇతనికి గూడూరు మండలం, గుడిపాడు గ్రామస్థురాలు రామేశ్వరితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. అయితే నేటి వరకు వీళ్లకు పిల్లలు పుట్టలేదు. ఇక రెండో కుమారుడైన చిన్న రామ గోవిందుకు కల్లూరు మండలం పెద్ద సుంకన్న కుమార్తె రేణుకతో 2020లో వివాహం జరిగింది. ఆమెకు కూడా నేటి వరకు పిల్లలు పుట్టలేదు. తమకు సంతానం కలగకపోవడంతో తరచూ భర్తలతో గోవిందమ్మ, రేణుకలకు స్వల్ప కలతలు రేగాయి. ఇదే సమయంలో రేణుక తన ఇంట్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో కిటికీ నుంచి తొంగిచూశారని ఆ వ్యక్తి రేణుక కోసమే వచ్చాడని భర్త చిన్న గోవిందు అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయం తండ్రితో కొడుకులు చర్చించగా, కొడుకులు ఇద్దరికీ మందు పెట్టారని భావించారు. అనంతరం ఈ విషయంను నివృత్తి చేసుకునేందుకు కర్నూల్ పరిధిలోని జోరాపురంకు చెందిన పార్వతమ్మ అనే నాటు వ

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే మంచిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని ఆర్‌కేనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించిన దేశంలో బీఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా ఎదగడం ఖాయమని అన్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి బీఆర్ఎస్‌తోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దామోదర్, వెంకటేశ్వర్ రెడ్డి, చిరంజీవి, సురేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో భక్తుల సౌకర్యాల కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు : టీటీడీ

తిరుపతి డిసెంబర్ 16::తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రాబోయే రోజుల్లో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. వీరికి వసతులు పెంచేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎఫ్ఎ అండ్ సీఈవో బాలాజీతో కలిసి ఆయన ఆలయంలో తనిఖీలు నిర్వహించారు. యాగశాలలో నిరుపయోగంగా ఉన్న సామగ్రిని తొలగించడం వల్ల ప్రదక్షిణ చేయడానికి సౌకర్యంగా ఉందన్నారు.

ప్రసాదాల పంపిణీ కేంద్రాల వద్ద క్యూలైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయంలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని అదనపు ఆరోగ్యాధికారికి సూచించారు. ఫ్లైడే గార్డెన్లో దిగుడు బావిని పరిశీలించి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. బావిలోని ఊట నీరు ఆలయ అవసరాలకు ఉపయోగపడతాయేమో పరిశీలన జరపాలని పేర్కొన్నారు.

అనంతరం పూలమాలల తయారీ ప్రాంతం, పిండి మర, విద్యుత్ గదిని పరిశీలించారు. అమ్మవారి ఆలయ పుష్కరిణి సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. తోళప్పగార్డెన్, వాహన మండపం వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.

పెన్షనర్లకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, డిసెంబర్ 16: తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన పెన్షనర్లకు, సీనియర్ సిటిజన్స్ కు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 70 ఏళ్లకే ఖ్వాంటం పెన్షన్ మంజూరు, గ్రాట్యుటీ రూ.16 లక్షలకు ప్రభుత్వం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో ఉద్యోగులకు,పెన్షనర్స్ కు,జర్నలిస్ట్ లకు నగదురహిత వైద్య సౌకర్యాలు కల్పన కోసం వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకుబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులుఅశోక్ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాసి పెట్టుకోండి.. బీజేపీని కాంగ్రెస్ పార్టీ గద్దె దించడం ఖాయం: రాహుల్‌గాంధీ

జైపూర్, డిసెంబర్ 16: వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటమి పాలవుతుందని చెప్పారు. 'రాసి పెట్టుకోండి.. వచ్చే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీని కాంగ్రెస్ పార్టీ గద్దె దించుతుంది' అని వ్యాఖ్యానించారు.

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌తో కలిసి రాహుల్‌గాంధీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు దగ్గరపడటంతో బీజేపీ కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని, వ్యక్తిగతంగా తనను అపఖ్యాతిపాలు చేసేందుకు ఒక పద్ధతి ప్రకారం ప్రచారం జరుగుతున్నదని విమర్శించారు. ఇలాంటి చెడగొట్టు ఆలోచనలు బీజేపీకే వస్తాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని, నియంతృత్వానికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడి పోరాటం చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాజస్థాన్‌లో అశోక్ గెహ్లోట్, సచిన్ పైలట్ వివాదంపై కూడా రాహుల్ స్పందించారు. రాజస్థాన్ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్నారు. కొన్నికొన్ని సార్లు అపార్థాలు చోటుచేసుకుంటాయని, అది పెద్ద సమస్య కాదని వ్యాఖ్యానించారు.



కార్మికుల జనాభా నిష్పత్తి పెరుగుదల!

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కార్మికుల జనాభా నిష్పత్తి (డబ్ల్యు.పి.ఆర్.) పెరుగుతోందని కేంద్ర సైన్స్-టెక్నాలజీ శాఖ సహాయ (స్వతంత్ర హోదా) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. 2017-18వ సంవత్సరంలో 46.8శాతంగా ఉన్న ఈ నిష్పత్తి 2020-21లో 52.6శాతానికి పెరిగిందని, ఉత్పాదనా కార్యకలాపాల్లో ప్రజల భాగస్వామ్యం పెరగిందనడానికి ఇదే తార్కాణమని అని ఆయన అన్నారు. కేంద్ర భూగోళ శాస్త్రాలు, ప్రధాని కార్యాలయ వ్యవహారాలు, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా సమస్యలు, పెన్షన్లు, అణు ఇంధనం, అంతరిక్ష శాఖలను ఆయన సహాయమంత్రి హోదాలో పర్యవేక్షిస్తున్నారు

రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, కార్మిక జనాభా నిష్పత్తి గత నాలుగేళ్లలో నిరంతరంగా పైకి దూసుకువెళ్లే ధోరణి కనబడుతోందని. నిరుద్యోగిత రేటు (యు.ఆర్.) 2017-18వ సంవత్సరంనుంచి క్రమంగా క్షీణతను సూచిస్తోందని అన్నారు.

దేశంలో ఉపాధి-నిరుద్యోగ పరిస్థితిపై ఈ అధికారిక సమాచారానికి మూలం, 2017-18వ సంవత్సరం నుంచి జరిగే పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి.ఎల్.ఎఫ్.ఎస్.) అని చెప్పారు. కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సర్వే జరుగుతూ వస్తోందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రతి సంవత్సరం జూలై నుంచి తదుపరి ఏడాది జూన్ వరకు ఈ సర్వే చేపడతారని చెప్పారు. అందుబాటులో ఉన్న వార్షిక పి.ఎల్.ఎఫ్.ఎస్. నివేదికల ప్రకారం, 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల సాధారణ స్థితిపై అంచనా ఆధారంగా కార్మికుల జనాభా నిష్పత్తి, నిరుద్యోగిత రేటు (యు.ఆర్.) ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ఉపాధి కల్పనతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. దీని ప్రకారం, ఇటీవలి కాలంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నట్టు రుజువవుతోందని అన్నారు.

వ్యాపారానికి ఉద్దీపన అందించడానికి, కోవిడ్ 19 వైరస్ వ్యాప్తి ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ కింద, ఇరవై ఏడు లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆర్థిక ఉద్దీపనను ప్రభుత్వం అందిస్తోంది. దేశాన్ని స్వావలంబనతో తీర్చిదిద్దడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్యాకేజీ దోహదపడుతుంది. దీని కింద వివిధ దీర్ఘకాలిక పథకాలు/ కార్యక్రమాలు/ విధానాలను చేపట్టారు.

కోవిడ్-19 మహమ్మారి సమయంలో కొత్తగా ఉపాధిని సృష్టించడానికి, ఉపాధికి కలిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు యజమానులను ప్రోత్సహించడానికి ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన (ఎ.బి.ఆర్.వై.)ను 2020 అక్టోబరు 1నుంచి అమలులోకి తెచ్చారు. లబ్ధిదారుల నమోదుకు చివరి తేదీగా 2022 మార్చి నెలాఖరును ప్రకటించారు. ఈ పథకం కింద 2022 నంబరు 28నాటికి 60.13 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనాలు అందుకున్నారు.

ఇక 2021-22వ సంవత్సరపు బడ్జెట్లో ఉత్పాదనతో అనుసంధానించిన ప్రోత్సాహక పథకాలను (పి.ఎల్.ఐ.ని) ప్రారంభించారు. రూ. 1.97 లక్షల కోట్ల పెట్టుబడితో 2021-22 నుండి 5 సంవత్సరాల కాలానికి ఈ పథకాన్ని చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎల్.ఐ. పథకాలు 60 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంది.

పి.ఎం. గతిశక్తి అనేది ఆర్థిక ప్రగతికి, సుస్థిర అభివృద్ధికి పరివర్తనాత్మక విధానంగా అమలులోకి వచ్చింది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, భారీ రవాణా, జలమార్గాలు, లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు వంటి ఏడు రంగాల ద్వారా ద్వారా ఈ విధానం నడుస్తోంది. స్వచ్ఛ ఇంధనం, సబ్‌కా ప్రయాస్ భావనలతో ఈ విధానాన్ని చేపట్టారు. అందరికీ భారీ స్థాయిలో ఉద్యోగాలు, వ్యవస్థాపక అవకాశాలను ఇది అందిస్తుంది.

స్వయం ఉపాధిని సులభతరం చేసేందుకు ప్రధాన మంత్రి ముద్రా యోజన (పి.ఎం.ఎం.వై.)ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పి.ఎం.ఎం.వై. కింద, పూచీకత్తు అవసరంలేని రూ. 10లక్షల వరకూ రుణాలు అందిస్తారు. సూక్ష్మ/చిన్న తరహా వ్యాపార సంస్థలకు, సొంతంగా వ్యాపార కార్యకలాపాలను ఏర్పాటు చేసుకోదలిచిన వ్యక్తులకు, వారి వ్యాపారాల విస్తరణకు ఈ పథకం కింద రుణాలు అందిస్తారు. 2022 నవంబరు 25వ తేదీ సమాచారం మేరకు, ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ రూ. 21.02 లక్షల కోట్ల విలువైన 37.75 కోట్ల రుణాలు దేశంలోని అన్ని వర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందించారు.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తితో తీవ్రంగా దెబ్బతిన్న వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను తిరిగి ప్రారంభించేలా పూచీకత్తులేని రుణాన్నిసులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధిని (పి.ఎం. స్వానిధి పథకాన్ని) ప్రభుత్వం 2020 జూన్ 1నుంచి అమలు చేస్తోంది. 2022 డిసెంబర్ 8, నాటికి, ఈ పథకం కింద 37.95 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 4,396.12 కోట్లు అందించారు. మొత్తం 43.66 లక్షల మేర రుణాలు పంపిణీ అయ్యాయి.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పి.ఎం.ఇ.జి.పి.), మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎన్.), పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (వై.డి.డి.యు.జి.వై.-జి.వై.) వంటి పథకాలపై గణనీయమైన పెట్టుబడి పేట్టారు. ఈ పథకాల కింద వివిధ ప్రాజెక్టులను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి కల్పన కోసం ''దీన్ దయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ పట్టణ జీవనోపాధి పథకం (డి.ఎ.వై.-ఎన్.యు.ఎల్.ఎం.)'' మొదలైన కార్యక్రమాలను చేపట్టారు.

ఈ పథకాలతో పాటుగా ఉపాధిని సృష్టించేందుకు మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా, స్టాండ్-అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీ మిషన్, అటల్ పట్టణ పునరుద్ధరణ, పరివర్తన పథకం, అందరికీ గృహ సదుపాయం వంటి వివిధ ప్రధాన కార్యక్రమాలు కూడా ప్రభుత్వం చేపడుతోంది.

పేదల పెన్నిధిగా మారిన ప్రభుత్వ హాస్పిటళ్లు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్, డిసెంబర్ 16: తెలంగాణ రాష్ట్రం వచ్చాక గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ దవాఖానాలు పటిష్టమై.. మంచి చికిత్స అందిస్తూ పేదల పెన్నిధిగా మారాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు. ఆర్మూరు జిల్లా కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న రాచర్ల శాలిని హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవఖానాలో ప్రసవించి, పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడంతో నేడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కలిసి ఆమెను, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. కేసీఆర్ కిట్ అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు? తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ హాస్పిటళు పటిష్టమయ్యాయని, వరంగల్ జిల్లాలో ప్రైవేట్, ప్రభుత్వ హాస్పిటల్లను రివ్యూ చేసినప్పుడు ప్రభుత్వ దవఖానాలలో నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలలో 80 నుంచి 90 శాతం వరకు ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు జరుగుతుండగా.. ప్రైవేటు హాస్పిటల్లో 60 నుంచి 70 శాతం ఆపరేషన్లు జరుగుతున్నట్లు నివేదిక ఉన్నది.

భవిష్యత్తులో ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేటట్లు చూస్తామన్నారు. జిల్లా జడ్జిగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించడం ప్రజలకు ఒక మంచి సందేశాన్ని అందించింది. ప్రభుత్వ దవాఖానాలు ట్రీట్మెంట్ బాగా అందిస్తూ? పేదల పెన్నిధిగా మారాయన్నారు. కేసీఆర్ కిట్ కింద ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన వారికి 12 వేల రూపాయలు అందిస్తున్నారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఈ పథకం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మంత్రి సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అంతరిక్ష పరిశ్రమ రంగంలో సరికొత్త పోకడలపై ఇస్రో ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఎం.ఎస్.డి.ఈ) ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు బెంగళూరు, ముంబయి మరియు త్రివేంద్రంలో ఇస్రో సాంకేతిక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కర్మయోగి మిషన్‌కు అనుగుణంగా, ప్రభుత్వ సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించడం మరియు ప్రపంచ అంతరిక్ష పరిశ్రమలో భారతదేశం యొక్క వాటాను పెంచడానికి మరింత దోహదపడే లక్ష్యంతో సామర్థ్యపెంపు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఎన్.ఎస్.టి.ఐ బెంగళూరులో నిర్వహించి శిక్షణా కార్యక్రమాన్ని ఇస్రో హెచ్‌క్యూలోని సీబీపీఓ డైరెక్టర్ శ్రీ సుధీర్ కుమార్ ప్రారంభించారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఎం.ఎస్.డి.ఈ) మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ (ఇస్రో)లో సాంకేతిక ఉద్యోగులను మెరుగుపరచడానికి ఒక అవగాహన ఒప్పందంపై (మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్) సంతకం చేశాయి. ఈ సహకారంతో, ఇస్రో సాంకేతిక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసింది.

దేశ అంతరిక్ష పరిశ్రమలో తాజా పోకడలు మరియు అవసరాలకు అనుగుణంగా ఇస్రో టెక్నికల్ ఉద్యోగులకు వారి సామర్థ్యాన్ని పెంచడానికి, నైపుణ్యాలను పెంపొందించడానికి వారికి శిక్షణ అందించడానికి స్వల్పకాలిక కోర్సుల కోసం ఒక అధికారిక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమం ఉద్దేశించింది.

రానున్న ఐదేళ్లలో 4000 మందికి పైగా ఇస్రో సాంకేతిక సిబ్బందిభారతదేశంలోని వివిధ ఎన్ఎస్టీఐలలో ఈ కార్యక్రమంలో శిక్షణ పొందనున్నారు. ఎన్ఎస్టీఐ బెంగళూరు కేంద్రంలో శిక్షణా కార్యక్రమం హైడ్రాలిక్స్ సబ్జెక్ట్‌పై 'ఇండస్ట్రియల్ హైడ్రాలిక్ ఉ కంట్రోల్స్' కోర్సుతో ప్రారంభమయింది.

ఈ కోర్సులో ఫ్లూయిడ్ పవర్ సిస్టమ్స్, హైడ్రాలిక్స్ మరియు న్యూమాటిక్స్ మరియు బేసిక్ హైడ్రాలిక్ సూత్రాల మధ్య వ్యత్యాసం, హైడ్రాలిక్ సిస్టమ్ కాంపోనెంట్స్, హైడ్రాలిక్ సింబల్స్, ఫ్లో కంట్రోల్ వాల్వ్‌లు, ప్రెజర్ రెగ్యులేషన్ కాన్సెప్ట్, ప్రెజర్-నియంత్రిత వాల్వ్‌లు, హైడ్రాలిక్ అక్యుమ్యులేటర్లు మరియు ప్రాక్టికల్ డెమాన్‌స్ట్రేషన్‌లు వంటి అంశాలను ఈ శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఎన్ఎస్టీఐ ముంబయి కేంద్రంలో 'ఇండస్ట్రియల్ ఆటోమేషన్' కోర్సుతో, ఎన్ఎస్టీఐ త్రివేంద్రంలో 'సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్' కోర్సుతో తో కార్యక్రమం ప్రారంభమైంది. కోర్సు యొక్క వ్యవధి 5 రోజులు. ప్రతి ఎన్ఎస్టీఐ లో 20 మంది ట్రైనీలు శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అతుల్ కుమార్ తివారీ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల రాకతో భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఇలాంటి సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలు ఎంతో ప్రముఖ్యతను కలిగి ఉండనున్నట్టుగా తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా, ఇస్రోలోని ఉద్యోగులు పరిశ్రమలో వస్తున్న ట్రెండ్‌ల విషయమై అప్‌డేట్‌గా ఉండటమే కాకుండా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఏకీకృతం చేయగలరు. వాటిని గురించి అర్థం చేసుకోగలరు, ఇది ఉద్యోగులకే కాకుండా ప్రపంచ అంతరిక్ష పోటీలో భారతదేశం తన పోటీతత్వాన్ని కొనసాగించడంలోనూ సహాయపడుతుంది. అంతరిక్ష పరిశ్రమ వృద్ధిని కొనసాగించడానికి ఈ తరహా కార్యక్రమాలు చాలా అవసరం మరియు మరిన్ని సాంకేతికతలు అభివృద్ధి చేసేందుకు అవి మరింత ముఖ్యమైనవిగా మారుతాయని ఆయన తెలిపారు. ఆర్డీఎస్డీఈ రీజనల్ డైరెక్టర్ శ్రీ బి.ఎన్. శ్రీధర్ మార్గదర్శకత్వంలో ఇప్పటి వరకు ఎన్ఎస్టీఐ బెంగళూరులో ఆరు శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమం కింద ఏరోస్పేస్ సీఎన్సీ మ్యాచింగ్, నాణ్యత తనిఖీ, అధునాతన వెల్డింగ్ పద్ధతులు, పీఎల్సీ ఆటోమేషన్, ఎలక్ట్రో-న్యూమాటిక్స్, ఇంజినీరింగ్ తనిఖీ, నాణ్యత నియంత్రణ, పంపులు మరియు వాల్వ్‌ల ఆపరేషన్ మరియు నిర్వహణ, మరియు ఉత్పాదక ప్రక్రియలు మరియు ఉత్పాదక సాంకేతికతల్లోని వివిధ సాంకేతికతలు గురించిన శిక్షణాంశాలు ఉన్నాయి.

పల్లె ప్రగతితో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గ్రామాలు: మంత్రి ఎర్రబెల్లి

హనుమకొండ, డిసెంబర్ 16: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం నాయకత్వంలో కుల సంఘాలు బలపడ్డాయని చెప్పారు. పల్లె ప్రగతిలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నివిధాల అభివృద్ధి చెందాయని, దేశానికి ఆదర్శంగా మారాయన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన పలు కుల సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు హనుమకొండలో మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. ఈ సందర్భంగా తమకు కమ్యూనిటి హాళ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

దేవాలయ శంకుస్థాపనకు మంత్రి పువ్వాడకు ఆహ్వానం

ఖమ్మం, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు న్యూ విజన్ కాలేజ్ నందు ఈనెల 18వ తేదీన జరిగే శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని దేవాలయం నిర్మాణ కమిటీ సభ్యులు శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయం వద్ద మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకల హనుమంత్ రావు, సరిపూడి సతీష్, మధు తదితరులు ఉన్నారు.

ఏ కేసులో నోటీసులు ఇచ్చారో తెలియదు: రోహిత్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); డిసెంబర్ 19న హైదరాబాద్ లో విచారణకు హాజరు కావాలని టాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు.తనకు అందిన నోటీసులపై రోహిత్ రెడ్డి స్పందించారు. షాకింగ్ కామెంట్స్ చేశారు. డిసెంబర్ 19న ఈడీ ఎదుట హాజరవుతానని కేంద్ర ఏజెన్సీ నోటీసులోని అంశాలను ధృవీకరిస్తానని చెప్పారు.కాగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు చేస్తున్న అక్రమాస్తుల కేసుకు సంబంధించి రెండు రోజుల క్రితం రోహిత్ రెడ్డి వాంగ్మూలాన్ని స్థానిక కోర్టు నమోదు చేసింది.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అక్రమాస్తుల కేసులో కోర్టు ముందు వాంగ్మూలం ఇచ్చిన కొద్ది రోజులకే డ్రగ్స్ కేసుకు సంబంధించి ఈడీ నోటీసు అందడం విశేషం. 'నాకు ఈడీ నుంచి నోటీసులు వచ్చాయి. ఇంకా నోటీసులు చూడలేదు. ఏ కేసులో నోటీసులు ఇచ్చారో తెలియదు.నా బిజినెస్ ఐటీ రిటర్న్స్ కుటుంబ సభ్యుల బ్యాంకు వివరాలు అడిగారు' అని ఆయన తెలిపారు. డ్రగ్స్ కేసులోనే రోహిత్ రెడ్డికి నోటీసులు వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు ఇది ప్రతీకారంతో పంపిన నోటీసు అని టీఆర్ఎస్ విమర్శిస్తోంది..రోహిత్ రెడ్డి ఇద్దరు వ్యాపారవేత్తలు కలహర్ రెడ్డి మరియు సందీప్ రెడ్డితో కలిసి బెంగళూరులో తన స్నేహితుల కోసం నిర్మాత శంకర గౌడ ఏర్పాటు చేసిన పార్టీకి హాజరయ్యారు ఇందులో డ్రగ్స్ సరఫరా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీలోకి ప్రముఖులు రాజకీయ నేతలు వ్యాపారవేత్తలను శంకర గౌడ ఆహ్వానించారు.గతంలో డ్రగ్స్ కేసులో బెంగళూరులో ఓ ప్రముఖుడిని గోవిందపురా పోలీసులు అరెస్ట్ చేయగా.. ల్యాండ్ డీలింగ్ కోసం రోహిత్ రెడ్డి పార్టీకి హాజరయ్యారనే ఆరోపణలు వచ్చాయి.

మెట్లపై నుంచి జారిపడ్డ ఎంపీ శశిథరూర్.. కాలికి గాయం..

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కాలికి గాయమైంది. ఆయన పార్లమెంటులో మెట్లు దిగుతూ కిందపడ్డారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన థరూర్? మెట్లు దిగే క్రమంలో జారిపడ్డారు. ఎడమ కాలు బెణకడంతో ఓ దశలో నడవడానికి ఇబ్బంది పడ్డారు. నొప్పి తీవ్రం కావడంతో ఆసుపత్రికి వెళ్లారు. కాలుకు బ్యాండేజ్ వేయించుకున్న థరూర్ తన నివాసానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం తాను నడవలేని స్థితిలో ఉన్నానని, నియోజకవర్గంలో కార్యక్రమాలను రద్దు చేసుకున్నానని ట్వీట్ చేశారు. ఇంట్లోనే విశ్రాంత

తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావాలీ అంటే కచ్చితంగా టీడీపీతో పొత్తు ఉండాలి

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణా నుంచి ఏపీ రాజకీయాలను నరుక్కురావాలని చంద్రబాబు చూస్తున్నారు. దాంతో ఆయన ఈ మధ్య తెలంగాణా ఫోకస్ పెంచారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో టీడీపీ పోటీ చేయడానికి కూడా డిసైడ్ అయింది. అయితే పొత్తులతో రావాలని చూస్తోంది. బీజేపీతో పొత్తు పెట్టుకుని ఆ పార్టీకి సింహ భాగం సీట్లు ఇచ్చి మిగిలినవి తాను పోటీ చేయడం ద్వారా తెలంగాణాలో గెలవాలనుకుంటోంది.అదే టైం లో ఏపీలో కూడా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే వైసీపీని సులువుగా ఓడించవచ్చు అని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఆయన తెలంగాణాలో టీడీపీని బలోపేతం చేస్తున్నారు. అయితే తెలంగాణాలో టీడీపీతో పొత్తుకు ఒక కీలక నేత కేంద్రంలో పదవులు నిర్వహిస్తున్న నాయకుడు అడ్డుపడుతున్నారు అని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఆయనకు బీజేపీ కేంద్ర పెద్దల వద్ద మంచి పరిచయాలు ఉండడం ఆయన చెప్పినది బీజేపీ అధినేతలు వినే పరిస్థితి ఉండడంతో ఆయన టీడీపీతో పొత్తు వద్దు అని అంటున్నారుట.తెలుగుదేశంతో పొత్తు ఉంటే బాగా నష్టపోతామని కూడా చెబుతున్నారుట. 2018లో అలాగే కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలు రెండూ పొత్తులకు వెళ్ళి దెబ్బతిన్నాయని గుర్తు చేస్తున్నారుట. నిజానికి ఆ లీడర్ కి తెలుగుదేశాన్ని చేరదీయకపోవడం వెనక వేరే ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. ఆయనకు ఏపీలోని వైసీపీ నాయకులతో కూడా మంచి రిలేషన్స్ ఉండడం వల్లనే ఆయన వారి మాట మేరకు బీజేపీని టీడీపీతో ఎక్కడా కలనవీయకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు అని అంటున్నారు.తెలంగాణాలో బీజేపీతో పొత్తు కుదిరితే అది అక్కడితో ఆగదు ఏపీలో కూడా కొనసాగుతుంది. అపుడు ఈ రెండు పార్టీలతో జనసేన కూడా చేరుతుంది. అంటే 2014 నాటి పొత్తులు రిపీట్ అవుతాయన్న మాట. అదే జరిగితే వైసీపీకి ఏపీలో ఇబ్బంది అవుతుందని ఓడిపోతుందన్న ఆలోచనతో వైసీపీ నేతలు సదరు తెలంగాణా లీడర్ ద్వారా బీజేపీ టీడీపీ తెలంగాణా పొత్తులకు గండికొడుతున్నారని అంటున్నారు. కేంద్ర పెద్దలు మాత్రం దీని మీద ఏమంటారో తెలియడంలేదు అని చెబుతున్నారు.ఇక చూస్తే తెలంగాణా బీజేపీ ప్రెసిడెంట్ బండి సంజయ్ కి అయితే తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావాలీ అంటే కచ్చితంగా టీడీపీతో పొత్తు ఉండాలని ఉందిట. ఆయన ఇదే విషయం పదే పదే కేంద్ర పెద్దలకు చెప్పి ఉంచారట. తెలంగాణాలో టీడీపీకి బలం చాలా ఉందని ఉత్తర తెలంగాణా జిల్లాలలో గెలవాలీ అంటే టీడీపీ సహకారం కూడా తప్పనిసరి అని ఆయన చెబుతున్నారుట. ముఖ్యంగా హైదరాబాద్ ఖమ్మం నల్గొండ వంటి చోట్ల బీజేపీ గెలుపునకు టీడీపీ బాగా హెల్ప్ అవుతుంది అని ఆయన తన విశ్లేషణలు వినిపించారుట.

అయితే కేంద్రం వద్ద గట్టి పట్టున్న ఆ లీడర్ మాటలనే కేంద్ర పెద్దలు వుంటున్నారుట. అందువల్లనే తెలుగుదేశానికి వారు ఎస్ అని చెప్పడంలేదు అని అంటున్నారని చెబుతున్నారు. అయితే రాను రానూ పరిషితి మారుతుందని అంటున్నారు. తెలుగుదేశాన్ని తెలంగాణాలో చంద్రబాబు పటిష్టం చేయడం ద్వారా బీజేపీని ఆకర్షిస్తారని ఎన్నికల వేళకు అక్కడ పొత్తులు కుదిరితే ఏపీలో కూడా ఆ పొత్తులే కొనసాగుతాయని అంటున్నారు. మొత్తానికి ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

దివ్యాంగులకు స్వయం ఉపాధిలో శిక్షణ : మంత్రి కొప్పుల

కరీంనగర్, డిసెంబర్ 16 (నేటినిజం ప్రతినిధి): దివ్యాంగులకు స్వయం ఉపాధిలో శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక ఎదుగుదలకు రుణాలను అందజేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలో ఎనేబుల్ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'దివ్యాంగుల గర్వు సే' సెంటర్ ను మంత్రి కొప్పుల ప్రారంభించారు.

18 సంవత్సరాల నిండి 45 సంవత్సరాల లోపు గల దివ్యాంగులను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణలో గుర్తిస్తామని అన్నారు. వారికి గ్రామీణాభివృద్ధి స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం దివ్యాంగులకు ప్రభుత్వ సంస్థల ద్వారా ఆర్థిక రుణాలను అందజేస్తామన్నారు. అంతకుముందు మండలం కేంద్రంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు.

అనంతరం గొల్లపెల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో మంత్రి సతీ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి అన్నదాత ఇంట సిరుల పంట కురవాలని పూజలు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక పూజల తరువాత నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కును చెల్లించుకున్నారు.

ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

చదువుకుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుంది
- వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి అన్నారు...చందుర్తి మండల కేంద్రానికి చెందిన బీటెక్ స్టూడెంట్ సుద్దాల రమా అనే యువతి వివాహానికి ప్రముఖ ఎన్నారై మల్లారం గ్రామానికి చెందిన సింగిరెడ్డి ప్రియా వెంకటరెడ్డి యువతి వివాహానికి పుస్తె మట్టెలు, పెళ్లి చీరను వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి చేతుల మీదుగా అందజేశారు... రెండు సంవత్సరాల క్రితం తండ్రిని కోల్పోయి ఆత్మ స్థైరంతో చదువుకొని బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం సాధించి కుటుంబాన్ని పోషిస్తూ పెళ్లి చేసుకుంటున్న రమను డిఎస్పి అభినందించారు... నేటితరం ఆడపిల్లలకు రమా ఎంతగానో ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.. ఆడపిల్లలు ధైర్యంగా ఆత్మస్థైర్యంతో బ్రతకాలని చదువుకుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు.. ఎన్నో కష్టాలను ఎదుర్కొని, కుటుంబానికి అండగా ఉంటూ పెళ్లి చేసుకుంటున్న రమను నిండు మనసుతో ఆశీర్వదించారు డిఎస్పీ నాగేంద్ర చారి... పోలీస్ శాఖ తరపున వివాహానికి రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు... భవిష్యత్తులో పోలీస్ శాఖ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ రమేష్ , ప్రముఖ జర్నలిస్ట్ చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజ్జు భాయ్ తో పాటు గ్రామస్తులు చింతపల్లి వెంకటేశ్వర రావు, పులి నారాయణ గౌడ్ ఉన్నారు.

బీఈ పీసీవీ14 వ్యాక్సిన్‌కు డీసీజీఐ అనుమతి

హైదరాబాద్, డిసెంబర్ 16: నగరంలోని బయోలాజికల్ ఈ ఫార్మా సంస్థ ఇవాళ ఓ కీలక ప్రకటన చేసింది. ఆ సంస్థ తయారు చేసిన పీసీవీ14 వ్యాక్సిన్‌కు డ్రగ్స్ కంట్రోలర్ అనుమతి దక్కింది. 14-వాలెంట్ పీడియాట్రిక్ న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్‌ను ఇక నుంచి బీఈ సంస్థ ఇండియాలో ఉత్పత్తి చేయవచ్చు. ఆ వ్యాక్సిన్‌ను దేశంలో కమర్షియల్‌గా వాడేందుకు కూడా బీఈకి అనుమతి వచ్చింది. ఎస్.న్యూమోనియా ఇన్‌ఫెక్షన్ నుంచి పోరాడేందుకు పీసీవీ14 వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. మూడు డోసుల్లో ఈ వ్యాక్సిన్ ఇస్తారు. 6, 10, 14 వారాల శిశువులకు ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

భారత్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల్లో .. స్ట్రెప్టోకోకస్ న్యూమోనియా ఇన్‌ఫెక్షన్ ద్వారా అయిదేళ్ల లోపు చిన్నారులు మరణిస్తున్న సంఖ్య ఎక్కువగా ఉంది. అయితే పీసీవీ14 వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల.. న్యూమోనియా ఇన్‌ఫెక్షన్‌ను అడ్డుకోవచ్చు అని, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులను కాపాడుకోవచ్చు అని బీఈ సంస్థ తన ప్రకటనలో తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా తమ పీడియాట్రిక్ వ్యాక్సిన్ అందుబాటులోకి తెచ్చేందుకు వివిధ దేశాల రెగ్యులేటరీ సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల తెలిపారు.

భారతదేశంలో అగ్రోఫారెస్ట్రీ అడవుల వెలుపల చెట్లను ప్రోత్సహించడానికి డాబర్ తో చేయూత

హైదరాబాద్, డిసెంబర్ 16:భారతదేశంలోని ప్రముఖ సైన్స్-ఆధారిత ఆయుర్వేద సంస్థ డాబర్ ఇండియా లిమిటెడ్ ఈరోజు సెంటర్‌ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ వరల్డ్ అగ్రోఫారెస్ట్రీ ఇనిషియేటివ్ తో చేతులు కలిపింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, అస్సాం మరియు తమిళనాడు క్రాస్ అగ్రోఫారెస్ట్రీని ఉపయోగించి, పొలాలు, అటవీ ప్రాంతాల వెలుపల చెట్లు, పండ్లు, ఔషధ మరియు సుగంధ తోటల పెంపకం పద్ధతులను మెరుగుపరచడంలో. అటవీ ప్రాంతాలు. వ్యవసాయ భూములలో, అటవీ రంగంలో వాతావరణ ఉపశమన లక్ష్యాలను సాధించడంలో భారతదేశానికి సహాయం చేయడానికి చాలా దూరం వెళ్తుంది, అదే సమయంలో కమ్యూనిటీలకు స్థిరమైన జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. "డాబర్‌లో, ప్రకృతి మా వ్యాపారానికి జీవనాధారం. ప్రకృతి. సహజ పదార్థాలపై ఆధారపడిన ఉత్పత్తుల శ్రేణితో, ప్రతి ఇంటికి సంపూర్ణ ఆరోగ్యం ఉ శ్రేయస్సును అందించాలనే మా వాగ్దానాన్ని అందించడానికి మేము ప్రకృతి యొక్క అనుగ్రహంపై ఆధారపడతాము. సహజ వనరులను నిర్వహించడం మనకు సహజంగానే వస్తుంది మరియు మా విలువ గొలుసు అంతటా మేము అదే విధంగా ప్రోత్సహిస్తాము. డాబర్ అగ్రోఫారెస్ట్రీ మరియు అడవుల వెలుపల చెట్లతో భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు గర్వంగా ఉంది. పర్యావరణ వ్యవస్థలను సంరక్షించడం మరియు జీవవైవిధ్యం యొక్క వేగవంతమైన నష్టాన్ని భూక్షీణతను అరికట్టే మా పర్యావరణ సుస్థిరత వ్యూహంలో ఇది ఒక ముందడుగు" అని డాబర్ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ మోహిత్ మల్హోత్రా అన్నారు. టోఫీ ప్రోగ్రాం ద్వారా ప్రారంభించబడుతుంది. డాక్టర్ రవిప్రభు, డైరెక్టర్ జనరల్ ఇలా అన్నారు: "భారతదేశంలోని ప్రముఖ సైన్స్-ఆధారిత ఆయుర్వేద కంపెనీ-డాబర్ ఇండియా లిమిటెడ్‌తో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా, చిన్న హోల్డర్లు మరియు చెట్ల పెంపకందారులు డాబర్‌కు అవసరమైన చెట్ల ఆధారిత ముడి పదార్థాలను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పించే భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము.

నిరుపేద యువతి వివాహంకి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ గోలి మోహన్

-భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తా
-గోలి మోహన్ కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, బంధువులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): నిరుపేద వివాహం అండగా నిలిచి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరి ఎంతోమంది పేదవారి అండగా నిలుస్తూ వస్తున్న ఆయన మరొక్క మారు తన సేవా దాన గుణాన్ని నిరూపించారు.

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం ననుగుల గ్రామాలోని నిరుపేద కుటుంబానికి చెందిన ననుగుల సత్యం లత కూతురు వివాహానికి ఆర్థిక సాయం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అనంతరం డాక్టర్ గోలి మోహన్, మాట్లాడుతూ రాబోయే రోజులలో వేములవాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల నిరుపేద కుటుంబాలను తన సహాయ సహకారాలు అందిస్తానని మాటిచ్చారు,

అదేవిధంగా ననుగుల గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి తన వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు, సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ మా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి సహాయం అందించినటువంటి డాక్టర్ గోలి మోహన్ కి గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు, మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని డాక్టర్ గోలి మోహన్ ని కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బాబు,రామిని సాయి, సత్యం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాలుగు కాళ్లతో జన్మించిన చిన్నారి.. మధ్యప్రదేశ్‌లో ఘటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:మధ్యప్రదేశ్‌లో విచిత్ర ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళ నాలుగు కాళ్లు కలిగిన పాపకు జన్మనిచ్చింది. గ్వాలియర్ (ఉ లిజీశ్రీతినీతీ) జిల్లా సికందర్ కాంపూ (రాతినజీనిటజీతీ ఎజీఎజూనీనీ) ప్రాంతానికి చెందిన ఆర్తి కుష్వాహ (ంజీతీబితి ఐబీబష్ణలిజీష్ణజీ) పురుటి నొప్పులతో బుధవారం కమల్ రాజ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆమెకు పుట్టిన పాపకు నాలుగు కాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం పసికందు పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.'శిశువు నాలుగు కాళ్లతో పుట్టింది. ప్రస్తుతం 2.5 కేజీల బరువుతో పూర్తి ఆరోగ్యంగా ఉంది. చిన్నారికి శారీరక వైకల్యం ఉంది. దీన్ని ఇస్కియోపాగస్ అంటారు. పిండం రెండు భాగాలుగా విభజించబడినప్పుడు, శరీరం రెండు ప్రదేశాల్లో అభివృద్ధి చెందుతుంది. శిశువుకు నడుము కింది భాగం రెండు అదనపు కాళ్లతో అభివృద్ధి చెందింది. అయితే, ఆ కాళ్లు పనిచేయడంలేదు. చిన్నారిని పీడియాట్రిక్ డిపార్ట్‌మెంట్ వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శరీరంలో ఇతర వైకల్యం ఏమైనా ఉందా అన్నదానిపై టెస్టులు చేస్తున్నారు. పరీక్షల అనంతరం శస్త్రచికిత్స ద్వారా అదనంగా ఉన్న రెండు కాళ్లను తొలగిస్తారు. అప్పుడు చిన్నారి సాధారణ జీవితాన్ని గడపగలదు' అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్‌కేఎస్ ఠకడ్ తెలిపారు.

మహీంద్రా చకన్ ఫెసిలిటీలో క్యాప్టివ్ ప్రైవేట్ నెట్‌వర్క్‌ని అమలు చేయడానికి టెక్ మహీంద్రాతో ఎయిర్‌టెల్ భాగస్వామి

హైదరాబాద్, డిసెంబర్ 16: భారతీ ఎయిర్‌టెల్ భారతదేశపు ప్రీమియర్ కమ్యూనికేషన్ సొల్యూషన్స్ ప్రొవైడర్ మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కన్సల్టింగ్ మరియు బిజినెస్ రీ-ఇంజనీరింగ్ సొల్యూషన్స్‌లో ప్రముఖ ప్రొవైడర్ అయిన టెక్ మహీంద్రా ఈరోజు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మహీంద్రా యొక్క చకాన్ తయారీ కేంద్రం వద్ద '5ఉ ఫర్ ఎంటర్‌ప్రైజ్' సొల్యూషన్, ఇది భారతదేశపు మొదటి 5ఉ ఎనేబుల్డ్ ఆటో తయారీ యూనిట్‌గా మారింది. '5ఉ ఫర్ బిజినెస్' సొల్యూషన్ చకన్ యొక్క నెట్‌వర్క్ కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరిచింది, దీని ఫలితంగా సాఫ్ట్‌వేర్ ఫ్లాషింగ్ కోసం మెరుగైన వేగం పెరిగింది, ఇది అన్ని వాహనాల పంపకాల కోసం కీలకమైన ఆపరేషన్. జ్వలించే హై-స్పీడ్‌లు మరియు అల్ట్రా-తక్కువ జాప్యం ఇప్పుడు మేనేజర్‌లు బహుళ సాఫ్ట్‌వేర్ ఫ్లాషింగ్ సెషన్‌లను సమాంతరంగా చేపట్టడానికి అనుమతిస్తాయి, దీని ఫలితంగా ఆపరేషన్ కోసం సమయం తగ్గింది. ఇంకా, కంప్యూటరైజ్డ్ విజన్ బేస్డ్ ఇన్‌స్పెక్షన్ ఇప్పుడు పూర్తిగా ఆటోమేట్ చేయబడింది, ఫలితంగా పెయింట్ నాణ్యత మెరుగుపడింది. భారతదేశంలో 5ఉ విస్తరణకు ఎయిర్‌టెల్ నాయకత్వం వహిస్తోంది. కంపెనీ దాని ఆఫర్‌లలో భాగంగా బహుళ భాగస్వాములతో మరియు అనేక ప్రదేశాలలో వినియోగ కేసులు మరియు స్పెక్ట్రమ్ డెలివరీని పరీక్షిస్తోంది. భాగస్వామ్యం. మాట్లాడుతూ, ఎయిర్‌టెల్ బిజినెస్ డైరెక్టర్ మరియు సిఇఒ అజయ్ చిట్కారా మాట్లాడుతూ, "ఎంటర్‌ప్రైజ్ కోసం మా 5ఉ సొల్యూషన్ దేశంలో తయారీ కార్యకలాపాలను మారుస్తుంది. ఈ పరివర్తనను ప్రదర్శించేందుకు టెక్ మహీంద్రా మరియు మహీంద్రా ఆటో భాగస్వాములైనందుకు మేము సంతోషిస్తున్నాము మరియు చకన్ తయారీ సదుపాయాన్ని భారతదేశపు మొట్టమొదటి 5ఉ ప్రారంభించబడిన ఆటో తయారీ యూనిట్‌గా మార్చాము. పరిశ్రమ 4.0 నమూనా ఊపందుకుంటున్నందున, విశ్వసనీయ డేటా నెట్‌వర్క్‌లు ఫ్యాక్టరీ ఉ తయారీ పనితీరులో కీలక భేదంగా నిరూపించబడతాయి.

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంబరాలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర శుక్రవారం కి100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నేటికీ వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందని వారన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేస్తున్న పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆయన శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నారు. దేశాన్ని విచ్ఛినం చేయడానికి కొందరు కుయుక్తులు పడ్డారని. భారతదేశాన్ని ఐక్యం చేయడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వారు అన్నారు. భారత్ జూడో రాహుల్ గాంధీ పాదయాత్రలో అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయని.రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రినీ చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలక రమేష్, నాగుల విష్ణు,చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కన క రపు రాజేష్ పాత సత్యలక్ష్మి, బొజ్జభారతి,నాగుల రాము, దండుగుల తిరుపతి, రాజు, మైలారపు శంకర్, తదితరులు ఉన్నారు

ఫైర్ స్టేషన్ సందర్శన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

ఫైర్ స్టేషన్ సందర్శన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, విద్యార్థులు శుక్రవారం పట్టణంలో ని ఫైర్ స్టేషన్ (అగ్ని మాపక కేంద్రం) ను సందర్శించడం జరిగింది.. అగ్ని మాపక సిబ్బంది వారు ఏదైనా ప్రమాదం సంబవించినపుడు మంటలను ఏ విధంగా ఆర్పాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫైర్ ఇంజన్ సామర్థ్యం దానిలో గల నీరు ఏవిధంగా పైపుల ద్వారా ప్రమాదం జరిగిన చోట దానిని ఆర్పి వేస్తారో వివరించారు. పెద్ద పెద్ద మంటలను ఆర్పడానికి, చిన్న చిన్న మంటలను ఆర్పడానికి ఎలాంటి పైపులను మరియు ఎంత మంది సిబ్బంది ఉంటారు. అనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మన చుట్టు ప్రక్కల ఏదైనా అన్నికి సంబంధించిన ప్రమాదాలు సంభవిస్తే 101 - ఈ నెంబర్ కు ఎలా ఫోన్ చేసి చెప్పాలో విద్యార్థులకు వివరించడం జరిగింది. దానితో విద్యార్థులు చాలా విషయాలు తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. అగ్ని మాపక సిబ్బంది విద్యార్థులకు మరియు పాఠశాల సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. మరియు అగ్నిమాపక శాఖ వారు పాఠశాల విద్యార్థులు ఇలా తెలుసుకోవడం వేములవాడ లోనే మొదటి పాఠశాల అని హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాఠశాల కరస్పాండెంట్ నన్నిధి వెంకటకృష్ణ , ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయబృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.